ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జనవరి 14, 2026 | సంపుటి - 22 | సంచిక 113 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## నాలుగోసారి వాత తప్పదు!

ఒళ్లంతా విషం నింపుకొని బీఆర్ఎస్ నేతలు కారుకూతలు కూస్తున్నారు

అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారు కూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.

- అప్పటి 'ప్రభువుల'కు ప్రజలే బుద్ధి చెబుతారు
- ఓటమిని జీర్ణించుకోలేక పిచ్చి ప్రేలాపనలు
- ప్రజలు మిమ్మల్ని అగ్నిగుండంలోకి నెట్టెస్తారు
- బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి ధ్వజం
- కాంగ్రెస్ సర్పంచులకు సన్మాన సభలు

2

## సీపీ సజ్జన్నార్‌కు సిట్ బాధ్యతలు

- సీఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారంలో
- ఐఎఎస్ మహిళా అధికారిని కించపరచేలా వార్తలు
- రెండు ఘటనలపై సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

2





## రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- ఆయిల్ పామ్ సాగులో తెలంగాణ అగ్రస్థానం
- 66 కోట్లతో 2400 ఎకరాలకు సాగునీరు
- మంచుకొండ ఎత్తిపోతల పథకం జాతికి అంకితం
- రైతుల సాగునీటి కల నెరవేరింది
- మంచుకొండ ఎత్తిపోతల పథకం ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మం ప్రతినిధి, జనవరి 13 (నినాదం):** రాష్ట్ర రైతాంగ అభ్యున్నతే లక్ష్యం గా ప్రభుత్వం పనిచేస్తోందని, రానున్న మూడేళ్లలో ఆయిల్ పామ్ సాగులో తెలంగాణను దేశంలోనే అగ్ర స్థానంలో నిలబెట్టడమే తమ సంకల్పమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు స్పష్టం చేశారు.మంగళవా రం రఘునాథపాలెం మండ లం వి.వెంకటాయపాలెం గ్రామంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, మంచుకొండ ఎత్తిపోతల పథకంను మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పోలీస్ కమిషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డిలతో కలిసి ప్రారంభించి జాతికి అంకితం చేశారు.

2

# 52.4 లక్షలు..

## మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు



- మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన
- 26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం
- నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు

2

**హైదరాబాద్,జనవరి 13(నినాదం):** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సి పాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది.



## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై ట్రంప్ అక్కసు

- 25శాతం సుంకాల విధిస్తామని తాజాగా హెచ్చరిక
- ట్రంప్ బెదిరింపులకు లొంగబోమన్న ఖమేనీ

**వాషింగ్టన్, నినాదం:** ఆర్థిక సంక్షోభం, అంతర్గత తిరుగుబాటు సమస్యలతో సతమతమవు తున్న ఇరాన్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో పిడుగు వేశారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలను విధిస్తామని హెచ్చరించారు.

2

# కుంభమేళాకు మించి సమ్మక్క సారలమ్మ జాతర

- రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ
- మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క

ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు.



**హైదరాబాద్, జనవరి 13(నినాదం):** మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేడ్కర్ సచివాలయంలో జరిగి న ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటి న్నర మంది హాజరుకాగా, ఈసారి 2026లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా

▸▸తరువాయి2లో..

## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

- ఆపరేషన్ సిందూర్‌లో భూతల దాడులకు కూడా సిద్ధపడ్డాం
- భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత
- షక్సాగామ్ వ్యాలీ ఎప్పటికీ భారత్‌లో భాగమే
- మీడియా సమావేశంలో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



**న్యూఢిల్లీ, నినాదం:** ఉగ్రవాదులు తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతామని, ఆపరేషన్ సిందూర్ కొనసాగుతోందని, త్రివిధ దళాల సమన్వయానికి ఇది నిదర్శనమని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అన్నారు. దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ..భద్రతా సవాళ్లను ఎదుర్కోవ డంలో భారత్ సైనిక సంసిద్ధత దీనిద్వారా స్పష్టమైందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను చాలా కచ్చిత త్వంతో అమలుచేశాం. 88 గంటల పాటు సాగిన ఆ ఆపరేషన్‌లో మన సైనిక దళాలు అత్యంత సమర్థంగా పనిచేశాయి.

## తెలుగు ప్రజలందరికీ సీఎం రేవంత్ సంక్రాంతి శుభాకాంక్షలు

**హైదరాబాద్, (నినాదం):** తెలుగు ప్రజలందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలన్నీ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి చేరాలనేది తమ సంకల్పమని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు

## 18న మేడారంలో కేబినేట్ భేటీ?

19న మేడారం పనులకు సిఎం ప్రారంభోత్సవాలు

19న రాత్రికి దావోస్ వెళ్లనున్న రేవంత్

వివరాలు 2

## బెంగళూరులో దారుణ ఘటన

- కామంతో యువతిపై టీనేజర్ దాడి
- తిరస్కరించడంతో చంపేసి ఇంటికి నిప్పు
- దర్యాప్తులో బయటపడ్డ అసలు వ్యవహారం

2

## వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

- ఒక్కటి కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే
- అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి
- వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే
- ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు

2

**న్యూఢిల్లీ, నినాదం:** వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది.



## కవితను కాంగ్రెస్‌లో చేర్చుకోం

- బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు...రాదు
- కెసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
- మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



2

**హైదరాబాద్, నినాదం:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు.

## గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

- పథకాలతో సహా అన్నిటికి ఇందిరా, రాజీవ్ పేర్లేనా
- వాల్మీకి అంబేద్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు
- కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



2



# రైతు అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

అనంతరం మం చుకొండ ప్రాజెక్టు నీటి డెలివరీ సిస్టం వద్ద కృష్ణా జలాలకు పూలతో ఘన స్వాగతం పలికిన మంత్రి, నిర్వహించిన బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ. గత ఏడాది ఇదే రోజున మంచు కొండ ఎత్తి పోతల పథకానికి శంకుస్థాపన చేస్తూ ఏడాది లోపే సాగునీరు అందిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిల సహకారంతో పనులు సకాలంలో పూర్తి చేశామని అన్నారు.రఘునాథపాలెం మండ లంలో గిరిజనులు, చిన్న–సన్న కారు రైతులు అధికంగా ఉన్నారని, వారి సాగునీటి ఆకాంక్ష తీర్చేందుకు నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై లిఫ్ట్ ఏర్పాటు చేసి కృష్ణా జలాలను అందిస్తున్నామని మంత్రి చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 300 లిఫ్ట్ లు ఏర్పాటు చేశామని, మంచుకొం డ ఎత్తిపోతల పథకం ఎన్ఎస్పీపై చివరి లిఫ్ట్ అని వివరించారు.ప్ర స్తుతం కృష్ణా జలాలతో చెరువుల ను నింపుతున్నామని, వచ్చే సంవ త్సరం నాటికి సీతారామ ఎత్తిపో తల పథకం పూర్తి చేసి గోదావరి జలాలతో చెరువులను నింపు తామని స్పష్టం చేశారు. బుగ్గవాగు ప్రాజెక్టు పూర్తైతే ఎటువంటి లిఫ్ట్ అవసరం లేకుండా గ్రావిటీ ద్వారా చెరువులు నింపుతామనీ తెలిపా రు.వ్యవసాయానికి అవసరమైన గోదాములు, మౌలిక వసతుల కల్ప న పనులు పూర్తి చేస్తున్నా మని, దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నా మని మంత్రి తెలిపారు.రైతులకు యూరియా కొరత లేదని, ధాన్యం కొనుగోలు, విద్యుత్ సరఫరా, సాగు నీటి విషయంలో ఎలాంటి సమస్య లు లేవని భరోసా ఇచ్చారు.రైతు లు లాభసాటి ఆయిల్ పామ్ సాగు వైపు దృష్టి సారించాలని, విదేశా లకు వెళ్తున్న లక్షల కోట్ల రూపాయ లు మన రైతులకే దక్కాలనే ఉద్దే శంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మున్సిపల్ కమిష నర్ అభిషేక్ అగస్త్య, ఖమ్మం వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు, ప్రజాప్ర తినిధులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సీపీ సజ్జన్నార్‌కు
# సిట్ బాధ్యతలు

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫోటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి , సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

# 52.4 లక్షలు..

వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడిరచింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# 18న మేడారంలో కేబినేట్ భేటీ ?

హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 18న ములుగు జిల్లా మేడారంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది. రాజదాని వెలుపల కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించడం ఇటీవల ఇదే ప్రథమం. 'సమ్మక్క సారలమ్మ మేడారం మహాజాతర' ఈ నెల 28న ప్రారంభం కానుండడంతో.. సంప్రదాయానికి భిన్నంగా ఈసారి మేడారంలో క్యాబినెట్ భేటీ నిర్వహించనున్నట్లు సమాచారం. అదే రోజు సాయంత్రానికి ముఖ్యమంత్రి సహా మంత్రివర్గం మేడారం చేరుకుంటుంది. 5 గంటల తర్వాత క్యాబినెట్ సమావేశమయ్యే అవకాశాలున్నాయి. 19న ఉదయం అమ్మవార్ల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం, దర్శనం అనంతరం ముఖ్యమంత్రి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు. అదే రోజు రాత్రి దావోస్‌కు వెళ్తారు. 18న మేడారంలో నిర్వహించాలని యోచిస్తున్న మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు.

# నాలుగోసారి వాత తప్పదు!

**హైదరాబాద్, జనవరి 13 (నినాదం):**

అసెంబ్లీ, పార్లమెంట్, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇప్పటికే కర్రుకాల్చి వాత పెట్టినా.. గత పాలకులకు ఇంకా జ్ఞానం రాలేదు. ఒళ్లంతా విషం నింపుకొని రోడ్ల మీద కారుకూతలు కూస్తున్న ఆనాటి 'ప్రభువుల'కు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నాలుగోసారి వాత తప్పదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అశ్వారావుపేటలోని శ్రీశ్రీ ఫంక్షన్ హాల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మద్దతుదారులైన 60 మంది సర్పంచుల సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో పేదవాడికి ఇల్లు కట్టించాలనే జ్ఞానం కూడా లేని అప్పటి పాలకులు, ఇప్పుడు అధికారం పోయిందన్న అక్కసుతో సోల్లు వాగుడు వాగుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో నియోజకవర్గానికి కనీసం 10 ఇళ్లు కూడా ఇవ్వని వారు ఇప్పుడు తమ ప్రజా ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికే మూడుసార్లు చెంప చెళ్లుమనిపించిన ప్రజలు, మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే తీర్పును పునరావృతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అశ్వారావుపేట గిరిజన ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధతో తమ ప్రభుత్వం ఇక్కడకు 4,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని, ఇది గిరిజన ప్రాంత అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. అలాగే మేడారం జాతరను 200 ఏళ్ల వరకు చెక్కుచెదరని రీతిలో అద్భుతమైన రాతి కట్టడాలతో పునరుద్ధరిస్తున్నట్లు వెల్లడించారు. ఇదే క్రమంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ప్రజలను ఎక్కడా ఇబ్బంది పెట్టకుండా, గ్రామాల్లో నిస్వార్థంగా సేవ చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న తదితరులు పాల్గొని ప్రసంగించారు.



## బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొంగులేటి ధ్వజం

తెలంగాణ ఉద్యమంలో అగ్గిపెట్టె పట్టుకుని యువతను రెచ్చగొట్టిన వారు చావలేదు కానీ..అమాయకపు వేలాది పిల్లల్ని పొట్టనపెట్టుకున్నరు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణను స్వార్థం కోసం మళ్లీ జిల్లాల పేరుమీద ఉద్యమాలు చేస్తాం..అగ్నిగుండాలు చేస్తాం..సామాన్య ప్రజలను బలిచేస్తాం అంటే..ఊరుకునే ప్రసక్తే లేదు.. ప్రజలు తెలివైన వారు.. అన్నీ గమనిస్తున్నారు మీరు ప్రజల్ని రెచ్చగొట్టి అగ్నిగుండం తయారుచేసి చలికాసుకుంట్ అంటే..ప్రజలు మిమ్మల్నే అగ్నిగుండంలోకి నెట్టెస్తారు. శాస్త్రీయంగా లేని జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల విభజనను తప్పకుండా సరిచేస్తాం. శాసనసభలో చర్చించి, రిటైర్డ్ జడ్జి ద్వారా కమీటి వేసి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని, కేబినెట్ లో చర్చించి ప్రజలకు అనుకూలమైన విధంగా సరైన పునర్వ్యవస్థీకరణ చేస్తాం. సత్తుపల్లి : పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన బీఆర్ఎస్ నేతలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా తీరు మార్చుకోకుండా పిచ్చి కుక్కల్లా మాట్లాడుతున్నారు. మంగళవారం సత్తుపల్లిలోని రాణి సెలబ్రేషన్స్ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ అధ్యక్షతన జరిగిన 81 మంది సర్పంచుల ఆత్మీయ సమ్మేళనం, సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొన్నటి పంచాయతీ ఎన్నికల ఫలితాలు చూశాక బీఆర్ఎస్ నాయకులకు మైండ్ బ్లాక్ అయ్యింది. ఓటమిని జీర్ణించుకోలేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. రోడ్డు మీద పిచ్చి కుక్క కరిస్తే ఎలా పిచ్చెక్కినట్లు వాగుతారో.. అదే పద్ధతిలో గత పదేళ్లు పాలించిన వారు బ్లఫ్ చేస్తున్నారు. 10 మంది సర్పంచులను గెలిపించుకుని, కార్యకర్తలందరినీ నిలబెట్టి మేమే గెలిచామని చెప్పుకోవడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

**- మున్సిపల్ ఎన్నికల్లోనూ అదే గతి!**

గతంలో ఎన్నికల ఫలితాలను సెమీఫైనల్స్‌గా అభివర్ణించిన మాజీ మంత్రులపై పొంగులేటి నిప్పులు చెరిగారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 69 శాతం సీట్లు గెలిచి కాంగ్రెస్ తన జైత్రయాత్రను చాటింది. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఇది 80 శాతానికి మించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బెంగళూరులో దారుణ ఘటన

**బెంగళూరు, నినాదం:**

బెంగళూరులో దారుణ ఘటన వెలుగు చూసింది. పక్కింట్లో ఉన్న ఓ అమ్మాయిపై బలాత్కారానికి పాల్పడ్డ ఇంటర్ విద్యార్థి, ఆమె తిరస్కరించడంతో కత్తితో పొడిచి చంపాడు. అంతేగాకుండా ఇంటిని తగులబెట్టాడు. అంతా అగ్నిప్రమాదమని భావించినా, పోలీసుల దర్యాప్తులో అసలు నిజం బయటపడిరది. చిరుప్రాయంలోనే ఆ యువకుడి ఆలోచనలు అదుపు తప్పాయి. పక్కింటి యువతి ఒంటరిగా ఉన్నవేళ కామంతో అఘాయిత్యానికి తెగించాడు. ఆమె ప్రతిఘటించడంతో చివరకు హత్య చేసి, ఆధారాలు చెరిపేసేందుకు ఇంటికే మంటపెట్టాడు. ఆమె అగ్ని ప్రమాదంలో మరణించినట్లుగా తొలుత భావించినప్పటికీ.. పోస్టుమార్టం నివేదిక, సాంకేతిక ఆధారాలతో యువకుడి పాత్ర బయటపడిరది.బెంగళూరులో జరిగిన ఈ దారుణంపై పోలీసుల కథనం.. కర్ణాటకలోని మంగళూరుకు చెందిన షర్మిల కుశాలప్ప (34) బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో ఇంజినీర్‌గా పని చేసేవారు. రామ్మూర్తినగర ఠాణా పరిధి సుబ్రహ్మణ్య లేఅవుట్‌లోని ఓ ఫ్లాట్‌లో తన స్నేహితుడితో కలిసి ఉండేవారు. ఈనెల 3న షర్మిల ఒంటరిగా ఉన్నవేళ ఫ్లాట్‌లో ఆకస్మికంగా మంటలు చెలరేగగా, ఆమె మరణించినట్లు ఫిర్యాదు అందింది. పోలీసులూ ఆ కోణంలోనే దర్యాప్తు చేపట్టారు. అయితే, ఇది సాధారణ మరణం కాదని ఫోరెన్సిక్ నివేదికలో తేలింది. ఆమె శరీరానికి నిప్పు అంటుకోకముందే చేతిపై గాయాలయ్యాయని, ఆపై ఊపిరాడక చనిపోయినట్లు వైద్యులు తేల్చారు. దీంతో పోలీసులు అక్కడి సీసీ కెమెరాల ఫుటేజ్‌లు సేకరించారు. ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించారు. షర్మిల, ఆమె మిత్రుడు ఉండే లాట్ పక్కనే కొడగు జిల్లా విరాజ్‌పేటెకు చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి కర్నల్ కురై (18) తల్లితో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3న షర్మిల స్నేహితుడు ఇంట్లో లేని సమయంలో కురై ఆమె ఉండే గదిలోకి కిటికీలోంచి దూరాడు. లైంగిక కోర్కె తీర్చాలని ఒత్తిడి తేవడంతో షర్మిల గట్టిగా అరుస్తూ తోసివేశారు. కోపం పట్టలేని ఆ యువకుడు.. వంటగదిలోని కత్తితో ఆమెపై దాడి చేశాడు. ఆమె పరుపుపై పడిపోగా, మరోసారి కొట్టాడు. అరవొద్దంటూ నోటిని దిండుతో గట్టిగా మూయడంతో షర్మిల ఊపిరాడక చనిపోయారు.ఆపై సాక్ష్యాలను నాశనం చేసేందుకు రక్తపు మరకలున్న ఆమె దుస్తుల్ని తీసి, అదే గదిలో నిప్పంటించి కాల్చేశాడు. మంటలు వ్యాపించడంతో అక్కడి నుంచి పారిపోయేందుకు మళ్లీ కిటికీలోంచి దూకేశాడు. ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించి ఆమె మరణించిందని, సహజ మరణంగా చూపేందుకు ఇలా చేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించాడు. షర్మిల సెల్‌ఫోన్‌లోని వివరాలు ఈ కేసు దర్యాప్తునకు ఉపకరించాయి. మృతురాలి స్నేహితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్లు ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడిరచారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరా పడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

**పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా**
**వాల్మీకి`అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు**
**కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**
**కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం**
**కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

కరీంనగర్ : ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ`అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు.

## ఇరాన్‌తో వ్యాపార దేశాలపై
# ట్రంప్ అక్కసు

ఆమెరికా జోక్యం, ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ సుప్రీం లీడర్ ఆయుతొల్లా ఖమేనీ తాజాగా స్పందించారు. ఆమెరికాకు వార్నింగ్ ఇస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. శత్రువుల ముందు తలొగ్గేది లేదని గతంలో పలుసార్లు చాటి చెప్పాం. ఇప్పటికైనా అమెరికా మోసపూరిత చర్యలకు దూరంగా ఉండాలి. మా దేశానికి ద్రోహం చేస్తున్న కిరాయి మూకలపై ఆధారపడడం మానెయ్యాలి. ఇరాన్ చాలా బలమైన, శక్తివంతమైన దేశం. శత్రువు గురించి మాకు తెలుసు. వారిని ఎలా ఎదుర్కోవాలో మాకు తెలుసు. వారిని ఎదుర్కోవడానికి మేం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటాం' అని ఖమేనీ పోస్ట్ చేశారు. ప్రజలు చేస్తున్న నిరసనలు హింసాత్మకంగా మారడంతో ఇరాన్‌పై సైనిక చర్యను చేపట్టడం గురించి అమెరికా ఆలోచిస్తోంది. ఇరాన్‌పై వైమానిక దాడులు చేయడం ఒక ఆప్షన్‌గా ఉందని ట్రంప్ యంత్రాంగం ఇటీవల ప్రకటించింది. అలాగే ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్టు తాజాగా ట్రంప్ ప్రకటించారు. ఇరాన్‌తో వాణిజ్యం చేసే దేశాల్లో చైనా, తుర్కియే, యూఏఈ, భారత్ ముందు వరుసలో ఉన్నాయి.



## ఉగ్రవాదానికి తెగిస్తే గట్టిగా బుద్ధి చెబుతాం

ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేయగలిగాం. దాదాపు 100 మంది ఉగ్రవాదులను హతమార్చాం. ఆ సమయంలో పెద్దఎత్తున బలగాలను సరిహద్దులకు తరలించాం. పాకిస్థాన్ చిన్న తప్పు చేసినా.. భూతల దాడులను ప్రారంభించేందుకు కూడా నాడు మేం పూర్తి సన్నద్ధంగా ఉన్నాం అని ఆర్మీ చీఫ్ నాటి పరిస్థితులను వివరించారు. అలాగే ఈశాన్య సరిహద్దులో పరిస్థితులు స్థిరంగానే ఉన్నాయని, అయితే అప్రమత్తంగా ఉండటం కీలకమని వెల్లడిరచారు. చైనా సరిహద్దులోని భద్రత గురించి మాట్లాడుతూ.. భారత మోహరింపులు బలంగా ఉన్నాయని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు ఎదురైనా వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటామని పాకిస్థాన్‌కు పరోక్షంగా గట్టి హెచ్చరికలు చేశారు. జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు సున్నితంగానే ఉన్నా.. ప్రస్తుతం అవి నియంత్రణలోనే ఉన్నాయన్నారు. ఇక వివాదాస్పద షక్సాగామ్ వ్యాలీలోని ప్రాంతం తమ దేశంలో భాగమేనని చైనా చేసిన వాదనను భారత్ మరోసారి తిప్పికొట్టింది. ఆ వ్యాలీ అప్పగింతకు సంబంధించి 1963లో పాకిస్థాన్, చైనా మధ్య జరిగిన ఒప్పందం చట్టవిరుద్ధమనీ జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడిరచారు. ఈ వివాదం పై స్పందించారు. 'షక్సాగామ్ వ్యాలీని చైనాకు అప్పగిస్తూ బీజింగ్‌తో పాకిస్థాన్ చేసుకున్న ఒప్పందం చెల్లదు. ఆ ప్రాంతంలో జరిగే ఏ కార్యకలాపాలను మేం గుర్తించబోం. చైనా`పాక్ ఆర్థిక కారిడార్ విషయానికొస్తే.. అది ఆ రెండు దేశాలు సంయుక్తంగా చేస్తోన్న చట్టవిరుద్ధమైన చర్యగానే మేం పరిగణిస్తాం' అని జనరల్ ఉపేంద్ర ద్వివేది స్పష్టం చేశారు. షక్సాగామ్ వ్యాలీ ప్రాంతంలో చైనా చేపట్టిన అభివృద్ధి పనులపై ఈ నెల 9న భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. 'పాకిస్థాన్`చైనా పేర్కొంటున్న 1963 నాటి సరిహద్దు ఒప్పందాన్ని మేం ఎప్పటికీ గుర్తించబోం. దీనిపై మా నిర్ణయంపై మారదు. షక్సాగామ్ వ్యాలీ మా దేశంలో భాగమే అని స్పష్టం చేసింది. షక్సాగామ్ వ్యాలీ కీలకమైన కారకోరమ్ రహదారిలో ఉంది. స్వాతంత్య్రం రాగానే పాకిస్థాన్ దీన్ని ఆక్రమించుకుంది. అనంతరం దీనికి చైనాకు ధారాదత్తం చేసింది. భారత్‌కు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకుని మరొక దేశానికి ఇవ్వడం అంతర్జాతీయ చట్టాల ప్రకారం విరుద్ధం. ఈ వ్యాలీని బీజింగ్‌కు అప్పగించడం ద్వారా పాకిస్థాన్‌తో చైనాకు రహదారి సౌకర్యం ఏర్పడిరది. దీని మీదుగానే చైనా`పాకిస్థాన్ ఆర్థిక నడవాను బీజింగ్ నిర్మిస్తోంది.

# కుంభమేళాకు మించి సమ్మక్క సారలమ్మ జాతర

**మొదటిపేజీ తరువాయి**

రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గద్దెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్`అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకు గాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కారించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 14 జనవరి 2026

## మొగిలిశెట్టి రాజేశ్వరికి
# నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, జనవరి 13(నినాదం):** రఘునాథపాలెం మండలం ఈర్లపుడి బిఆర్ఎస్ నాయకులు మొగిలిశెట్టి నరసింహా రావు భార్య రాజేశ్వరి గారు ఇటీవల మృతి చెందారు. ఈరోజు దశదిన ఖర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్,నాయకులు బానోతు రవిప్రకాష్,చిన్న నరసింహారావు,మొగిలిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రావణం శ్రీను,మొగిలిశెట్టి నరేష్,బాల,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ రీజినల్‌లో నెంబర్ వన్!
## - డోమెస్టిక్ గ్యాస్ అమ్మకాల్లో తొలి స్థానం దక్కించుకున్న పాల్వంచ సివిల్ సప్లయ్స్ ఎల్‌పీజీ సెంటర్




**కొత్తగూడెం, జనవరి13(నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మరో అరుదైన గౌరవం దక్కింది. హెచ్‌పీసీఎల్ (హెచ్.పి.సి.ఎల్) విజయవాడ రీజినల్ పరిధిలో గృహ అవసరాల ఎల్‌పీజీ గ్యాస్ అమ్మకాలలో మొట్టమొదటి స్థానం సాధిస్తూ పాల్వంచ సివిల్ సప్లయ్స్ ఎల్‌పీజీ సెంటర్ అగ్రస్థానంలో నిలిచింది. హెచ్‌పీసీఎల్ విజయవాడ రీజినల్ కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్స్ సమీక్షా సమావేశంలో, అన్ని విభాగాల్లో అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు గాను పాల్వంచ ఎల్‌పీజీ సెంటర్ మేనేజర్ ఆనంతుల లక్ష్మీనారాయణకు ఉత్తమ అవార్డు లభించింది. ఈ అవార్డును రీజినల్ మేనేజర్ పంకజ్ చౌదరి, డీజీఎం రాహుల్ సింగ్, ఏరియా సేల్స్ మేనేజర్ పవన్ నరేష్లు అందజేశారు. ఈ సందర్భంగా పంకజ్ చౌదరి మాట్లాడుతూ.. "రీజినల్ పరిధిలో ఒక ప్రభుత్వ అధికారి ఈ స్థాయి అవార్డు సాధించడం చాలా అరుదైన విషయం. పాల్వంచ ఎల్‌పీజీ సెంటర్‌ను మిగతా డిస్ట్రిబ్యూటర్లు ఆదర్శంగా తీసుకోవాలి" అని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇంతటి తీవ్రమైన పోటీ మధ్య విజయవాడ రీజినల్ స్థాయిలో భద్రాద్రి జిల్లా నుంచి పాల్వంచ సివిల్ సప్లయ్స్ ఎల్‌పీజీ సెంటర్‌కు ఈ ఘనత దక్కడం జిల్లా గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్లు మేనేజర్ ఆనంతుల లక్ష్మీనారాయణను ప్రత్యేకంగా అభినందించారు.వారు మాట్లాడుతూ, గ్యాస్ వినియోగదారులకు సకాలంలో సరఫరా, భద్రతపై అవగాహన, ప్రమాద నివారణ చర్యలు మరింత బలోపేతం చేయాలని సూచించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్తమ సేవలతో హెచ్‌పీసీఎల్ నుంచి మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో ప్రేమ్ కుమార్,పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ త్రినాద్ బాబు, హెచ్‌పీ గ్యాస్ మేనేజర్ ఆనంతుల లక్ష్మీనారాయణ, కంప్యూటర్ ఆపరేటర్లు రజిత, నరేష్, మెకానిక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన



**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 13 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని మూడవ టౌన్ పరిధిలో గల చంద్రశేఖర్ కాలనీ చౌరస్తాలో రోడ్డు భద్రత పై స్థానిక ఎస్సై హరిబాబు అవగాహన కల్పించారు. మంగళవారం రోడ్డు వెంట ఉన్న ప్రజలకు స్థానికులకు రోడ్డు ప్రమాదాలు దానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకుని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ దారుణ గురించి అవగాహన కల్పించారు. వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా ట్రాఫిక్ రూల్స్ ఫాలో అవ్వాలని కోరారు. తనిఖీల సమయంలో పోలీసులు అధికారులు అడిగిన పత్రాలను కచ్చితంగా చూపాలని ఈ సందర్భంగా ఎస్సై స్థానిక ప్రజలను కోరారు.
**ప్రజల ఆదరణ మరువలేనిది....** ప్రజాసేవకు ఎల్లప్పుడు సిద్ధం బిఆర్ఎస్ నాకు అవకాశాలు కల్పించింది ఓడిపోయారని కృంగిపోవడం లేదు ఓడిన ప్రజల వెంటే ఉంటా బి ఆర్ ఎస్ నాయకుడు మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్

## చలాన్ పేరుతో
# రేవంత్ రెడ్డి మరో దోపిడీ
## -బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 13 (నినాదం)**
చాలాన్ పేరుతో రేవంత్ రెడ్డి మరో దోపిడీకి పాల్పడుతున్నాడని, ట్రాఫిక్ పోలీసులకు చలాన్లు వేయండని పరోక్షంగా చెప్పిన ముఖ్యమంత్రి వాహనదారులకు అవగాహన కల్పించాలని చెప్పడం హాస్యాస్పాదంగా వుందని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, న్యాయవాది మున్నూరు రవీందర్ విమర్శించారు. వాహనాలు కొనేటప్పుడే కొనే వాళ్ళ బాంక్ ఖాతను లింక్ చేయాలని, చలాను పడిన వెంటనే ఖాత నుండి చలాన్ అమౌంట్ కట్ కావాలని మరో దోపిడికి తెలంగాణ ప్రభుత్వం పాల్పడబోతుందని ఆయన ఆరోపించారు. వాహనదారుల దురదుష్టం అవగాహన ఎక్కడ ఎప్పుడు కల్పిస్తారని, వాహనంకొనేటప్పుడా?లైసెన్స్ ఇచ్చేటప్పుడా? రోడ్ పై నడిపేటప్పుడా అని ఆయన ప్రశ్నించారు.తెలంగాణ పోలీసుకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణనే తెలియదని, వాళ్ళ టార్గెట్‌కొరకు కెమారాలతో అవసరం లేకుండానే చేతిలోవున్న సెల్ ఫోనుతో తమ టార్గెట్‌పూర్తిచేస్తున్నారని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం మాదిరిగానే రాష్ట్రరాజధానిలోనే ట్రాఫిక్ కంట్రోల్ చేయకపోగా, ప్రతి పోలీసు వారికి ఇష్టంవచ్చిన వాహనాన్ని ట్రాఫిక్ మద్యలో ఆపడం, చాలాన్ చెక్ చేయడం, వసూలు చేయడంలాంటి విధులలో పూర్తిగా నిమగ్నం మినహా ఏ వాహనము ఏ లైనులో వెళ్ళాలనేసంగతిని ట్రాఫిక్ పోలీసులు మర్చిపోయాని అన్నారు. ట్రాఫిక్ పోలీసుస్టేషన్లు, పోలీసు ఆఫీసరు కేవస్ వ్యాసు చంపబడ్డాక ట్రాఫిక్ విషయాలుప్రభుత్వాలు మరిచిపోయాయని చెప్పారు. ఎక్కడ పడితే అక్కడ ఆపుతున్న వాహనాలచలాన్ల పై కోర్టులకు వెళ్ళడం పౌరుల నైతిక బాధ్యత కాదా? కోర్టులకు వెళ్ళెఅవకాశం ఇవ్వకుండ డైరెక్టుగా అకౌంట్ నుండి చలాన్ అమౌంట్ కట్ చేయుడంచట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం కాదా అని ప్రశ్నించారు. డ్రైవింగ్‌లైసెన్సుల జారి విధానంలో పాత పద్ధతులే ఉన్నాయని, బ్రిటన్ లో రోడుకుకుడిప్రక్క వచ్చే వాహనాలకు ఫ్రీ సైడ్ వుంటుందని, దివాళ తీసిన ప్రభుత్వాలు ప్రజల సొమ్ముతో జీతాలు ఇవ్వాలని చూస్తుందని ఆయన మండిపడ్డారు.మిలిటరి మాదిరిగా పోలీస్ వ్యవస్థ ఇండిపెండెంట్ గా వుండాలని, అప్పుడేపోలీస్ పనితీరు పారదర్శంగా ఉంటుందని మున్నూరు రవీందర్ గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ బిజెపిని చిత్తుచిత్తుగా ఓడిస్తాం

-కరీంనగర్ నగర పాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం..
-కాంగ్రెస్ విజయానికి నాయకులమంతా సమిష్టిగా కృషి చేస్తాం..
-ప్రత్యేక మ్యానిఫెస్టోతో కరీంనగర్ రూపు రేఖల్ని మార్చేస్తాం..
-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు..




**కరీంనగర్, జనవరి 13(నినాదం)** కరీంనగర్ కాంగ్రెస్ నాయ కులమంతా సమిష్టిగా కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ నూతన ఇంచార్జ్ వెలిచాల రాజేందర్రావు స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీజెపిని చిత్తుచిత్తుగా ఓడించి నగరపాలక సంస్థ పై కాంగ్రెస్ జెండా ఎగరవేసి తీరుతామని శపథం చేశారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి స్పష్టం చేశానని తెలిపారు.అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులై మొట్ట మొదటిసారిగా మంగళవారం కరీంనగర్ వచ్చిన వెలిచాల రాజేందర్ రావు మహిళల మంగళ హారతులు బోనాలు డప్పు చప్పుళ్ళు ఒగ్గుడోలు కళాకారుల నృత్య ప్రదర్శనలు టపాసుల మోత.. మార్మోగిన కార్యకర్తల నినాదాల మధ్య కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావుకు కరీంనగర్ చరిత్రలోనే కనివిని ఎరుగని రీతిలో అపూర్వ స్వాగతం లభించింది. వేలాది మంది కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు.. మైనార్టీ సోదరులు.. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు.. ఎస్సీ ఎస్టీ బీసీ వివిధ కుల సంఘాల నాయకులు.. కార్యకర్తలు యువత మహిళలు వేలాదిగా తరలి వచ్చి తమ అభిమాన నేతకు ఆత్మీయ స్వాగతం పలికారు. అడుగు అడుగునా జనం నీరాజనం పట్టారు. మొట్టమొదట అల్గునూరు చౌరస్తాలో వెలిచాల రాజేందర్రావుకు ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత రాజేందర్ రావ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు అభిమానులు రాజేందర్ రావు కు జెసిబి ద్వారా గజమాలవేసి సత్కరించారు. ఆ తర్వాత కోతి రాంపూర్ లో స్థానిక కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇక్కడ మహాత్మా గాంధీ విగ్రహానికి రాజేందర్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. ఆ తర్వాత కమాన్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి ఘనంగా శాలువాలతో సత్కరించారు. గజమాల వేసి సన్మానించారు. ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం సిక్కువాడి చౌరస్తాలో రాజేంద్ర రావుకు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా ఖడ్గాన్ని బహుకరించారు. అనంతరం బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. పెద్ద గజమాలతో సత్కరించారు. అనంతరం ర్యాలీగా గీతా భవన్ చౌరస్తా వద్దకు చేరుకున్న రాజేందర్రావుకు కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు స్వాగతం పలికి సత్కరించారు. సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి రాజేందర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు వివిధ సంఘాల నాయకులు పెద్ద గజమాల వేసి సన్మానించారు..కరీంనగర్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో వెలిచాల రాజేందర్ రావు (రాజన్న) కు ప్రజలు ఆత్మీయ స్వాగతం పలకడం విశేషం. అనంతరం డీసీసీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ విలేకరుల సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అర్బన్ డీసీసీ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్ కోడూరు సత్యనారాయణ గౌడ్ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతా సమిష్టిగా రాబోయే మున్సిపల్ ఎన్నికలు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి పాటుపడతామని పేర్కొన్నారు. మా మధ్య ఎలాంటి భేషజాలు లేవని స్పష్టం చేశారు. కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా తాను కృషి చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడు అధిష్టానం పెద్దలు అందించిన ఈ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెట్టిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు. రాబోయే నగరపాలక సంస్థ ఎన్నికల్లో అన్ని రకాలుగా ఆర్థికంగా సామాజికంగా ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతలకు టికెట్లు దక్కుతాయని తెలిపారు.

# అశ్వాపురంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

-"వేగం కాదు, భద్రతే గమ్యం."
"ఒక్క క్షణం నిర్లక్ష్యం జీవితాంతం పశ్చాత్తాపం."
-ప్రజలకు అవగాహన కల్పించిన పోలీస్ శాఖ




**అశ్వాపురం, జనవరి 13 (నినాదం):** అశ్వాపురం పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవాలు మండల కేంద్రంలోని ఎస్ కే టి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలు తగ్గించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాపాయానికి దారితీస్తుందని పోలీస్ అధికారులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డి.ఎస్.పి రవీందర్ రెడ్డి గారు మాట్లా డుతూ, వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. అలాగే వేగ నియంత్రణ పాటించడం, ట్రాఫిక్ నిబంధనలను గౌరవించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పాదచారులు కూడా రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అశ్వాపురం సీఐ జి. అశోక్ రెడ్డి గారు, ఎస్సై రాజేష్ గారు మాట్లాడుతూ ప్రతి జీవితం విలువైనది. "రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఉంది అని పేర్కొన్నారు."పోలీస్ శాఖ తరఫున ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలోకి
## కొనసాగుతున్న వలసలు
-బీఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కోశాధికారి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 13 (నినాదం)** మున్సిపల్ ఎన్నికల వేళ తటస్థులు,ఇతర పార్టీల నాయకులు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభివృద్ధికి ఆకర్షితులై వారి నాయకత్వంలో పట్టణం అభివృద్ధి పరుగులు పెట్టిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని భారీగా పార్టీలో చేరుతున్నారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా కోశాధికారి, మాజీ కౌన్సిలర్ నారాయణదాసు జ్యోతి రమణ తన అనుచరులతో కలసి నిరంజన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ నియోజకవర్గం, పట్టణం నిరంజన్ రెడ్డి వల్లనే అభివృద్ధి సాధ్యమని నమ్మి పార్టీలో చేరుతున్నానని, పార్టీ ఏ బాధ్యత ఇచ్చిన విధిగా పనిచేస్తానని అన్నారు. నిరంజన్ రెడ్డి జ్యోతి కి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూమున్సిపల్ ఎన్నికల సందర్భంగా పలువురు పార్టీలో చేరడం శుభ పరిణామమని అన్నారు. కొత్త, పాత కలియికలతో మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో అభిషేక్, షణ్ముఖ, అమర్నాథ్,నరసింహ, వెంకటేష్, విజయ్, రాము, అనిల్, బిట్టు మొత్తం 50మంది ఉన్నారు. ఈకార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, అధికార ప్రతినిధి వాకిటిశ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్‌నందిమల్ల అశోక్, మహిళా అధ్యక్షురాలు నాగమ్మ, నాగన్న యాదవ్, సూర్యవంశంగిరి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల రాము, గులాం ఖాదర్‌ఖాన్, నీలస్వామి, శ్రీకర్ గౌడ్, సయ్యద్ జమీల్, నందిమల్ల సుబ్బు, గోవర్ధన్‌చారి, అనిల్, అశోక్ తదితరులు ఉన్నారు

# బుద్ధారంలో ఘనంగా ముగ్గుల పోటీలు





**వనపర్తి ప్రతినిధి, జనవరి 13 (నినాదం) :** గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మంగళవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 20 మంది మహిళలు పాల్గొని ముగ్గులు వేశారు.న్యాయ నిర్ణయితలుగా రాజేశ్వరి, జానకిరామ్ లు వ్యవహరించారు. ఈ ముగ్గుల పోటీల్లో మొదటి విజేతగా మంజుల, రెండవ విజేతగా జ్యోతి, మూడవ విజేతగాఇందిరా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పలుస శేఖర్ గౌడ్, వార్డుసభ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.3000, రెండవ బహుమతి రూ.2000,మూడవ బహుమతి రూ.1000 లు ఇవ్వనున్నారు. విజేతలకు ఈ నెల 15న నగదు బహుమతులు అందజేయనున్నట్లు సర్పంచ్ పలుస శేఖర్ గౌడ్ తెలిపారు.

# అశ్వాపురంలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం



**అశ్వాపురం, జనవరి 13: (నినాదం):** అశ్వాపురం మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మణిధర్ ఎమ్మెల్యే గారికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, గత పాలకులు పేదల ఇళ్ల విషయంలో హామీలకే పరిమితమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మాటలు కాదు పనులు చేసి చూపిస్తోందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు ఆత్మగౌరవం, భద్రత కల్పించే చారిత్రాత్మక కార్యక్రమమని తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని ప్రశంసించిన ఎమ్మెల్యే, పినపాక నియోజకవర్గంలో ప్రతి అర్హుల కుటుంబానికి ఇల్లు వచ్చే వరకు వెనక్కి తగ్గబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మణిధర్ గారు, ఎంపీడీవో రవీంద్రప్రసాద్ గారు, ఎంపీ ఓ ముత్యాలరావు గారు,హౌసింగ్ ఏఈలు, మండల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆదరణ మరువలేనిది...
# ప్రజాసేవకు ఎల్లప్పుడు సిద్ధం



**అశ్వాపురం, జనవరి 13(నినాదం):** అశ్వాపురం మండల ప్రజల ఆదరణ తానెల్లపుడు మరచిపోలేనని, సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడు సిద్ధంగా ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నాయకులు అశ్వాపురం గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ భూక్య చందులాల్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అశ్వాపురం గ్రామపంచాయతీ లోని ప్రజలు తనపై చూపిన ఆదరణ నేనెన్నటికి మరిచిపోనన్నారు. గడిచిన సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తనకు సర్పంచ్ గా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిందన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినప్పటికీ అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థికి ధీటుగా తనను ప్రజలు ఆదరించి ఓట్లు వేశారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నికలలో గెలుపు ఓటములు సర్వసాధారణమని ప్రజా తీర్పును తాను ఎల్లప్పుడూ శిరసా వహించి గౌరవిస్తానన్నారు. ఎన్నికలలో ఓటమిపాలైనందుకు కృంగిపోలేదని తనకు వచ్చిన ఓట్లను చూసి గర్వపడ్డానన్నారు. అధికార పక్షం ఓటర్లను ఎన్నో విధాలుగా ప్రలోభాలకు గురిచేసి గెలిచేందుకు అనేక వ్యూహాలు రచించినా వాటన్నింటినీ ఎదుర్కొని ప్రజలు తనకు ఓట్లు వేశారని, ఓటమిని స్పోర్టివ్ గా తీసుకొని అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం దిశగా బిఆర్ఎస్ పార్టీ అండదండలతో మరింత ఉత్సాహంతో పనిచేస్తానని పంచాయతీ ప్రజలకు హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడు ఎక్కడ ఏ సమస్య వచ్చినా తాను సిద్ధంగా ఉంటానని 24 గంటలు ఏడు రోజులు ఎప్పుడైనా తనకు సమస్య తెలియజేస్తే మీ సేవకుడుగా కంకణబద్ధుడనై మీ ముందు ఉంటానన్నారు.
**న్యాయవాద వృత్తిని చేపడుతూనే రాజకీయాల్లో చురుకైన పాత్ర :** న్యాయవాద వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూనే రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషిస్తున్న చందులాల్ ను పలువురు ప్రశంసిస్తున్నారు. విద్యావంతుడు చిన్న వయసులోనే రాజకీయాల పట్ల మక్కువతో బిఆర్ఎస్ పార్టీ నుండి గతంలో ఉప సర్పంచ్ గా ఎన్నికై పంచాయతీ అభివృద్ధికి అనేక విధాలుగా పాటుపడిన వ్యక్తి చందు. అయితే ఇటీవల జరిగిన ఎన్నికలలో ఓటమిని చవిచూసినప్పటికీ ఎక్కడ మానసికంగా కృంగిపోకుండా రెట్టింపు ఉత్సాహంతో ప్రజల మధ్యన తిరుగుతూ ఇక రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడతానని ఆయన తెలపడం మరో విశేషం. ప్రజలు ఆదరించిన తీరుకు ఎల్లప్పుడూ వారికి జవాబుదారీ గానే ఉంటానని ఈ సందర్భంగా పంచాయతీ ప్రజలకు హామీ ఇస్తున్నట్లు తెలిపారు.

## ఇంటికో మనిషి ఊరుకో బైక్‌తో ఎర్రజెండా పండుగకు తరలి రావాలి

-సీపీఐ,ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు చింతల రమేష్ పిలుపు
-రఘునాథపాలెం మండల కేంద్రంలో కరపత్రాలు పంచుతూ విస్తృతంగా ప్రచారం



**ఖమ్మం, జనవరి 13(నినాదం):** జనవరి 18న ఎర్రజెండా పండుగ ఛలో ఖమ్మంకి లక్షలాదిగా తరలిరండి.వేలాది మందితో జన సేవా దళ్ కవాతుకి ఇంటికో మనిషి ఊరుకో బైక్ తో ఎర్రజెండా పండుగకు ఖమ్మంకి రావాలని సీపీఐ,ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు చింతల.రమేష్ పిలుపునిచ్చారు.స్థానిక రఘుంధనపాలెం మండల కేంద్రంలో జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు రావాలని రఘునాథపాలెం మండల కేంద్రమైన రఘునాథ పాలెంలో సిపిఐ 100వ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా నాయకులు చింతల రమేష్ సోమవారం మండల కేంద్రమైన రఘునాథపాలెం లో కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో 18న జరగబోయే సభ కమ్యూనిస్టుల ఉద్యమ చరిత్రలో ఓ మైలిరాయిగా నిలుస్తుందని, ప్రజా ఉద్యమాలకు కీలక మలుపుగా మారనుందని ఆయన అన్నారు.వందేళ్ళ కాలంలో సిపిఐ పార్టీ చేసిన పోరాటాలు,భూమికోసం భుక్తి కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు సిపిఐ పార్టీ నిర్వహించిందని ఈ పోరాటాలను గుర్తుచేసుకొని, ఉద్యమాల ఖిల్లా అయిన ఖమ్మం లో 100వ శతాబ్ది ఉత్సవాలకు జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి చిమ్మపూడి ఉపసర్పంచ్ జూల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల నాయకులు బోడ చిన్న,బానోతు నాగేశ్వరరావు,పంగిడి సిపిఐ శాఖ కార్యదర్శి, గగలోతు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు లోగిళ్లలో భోగి...భాగ్యం!



సంపాదకీయం

భారతీయయ సంస్కృతిలో పండగలది విశేష స్థానం. ప్రత ఇపండగకూ పరమార్థం ఉంది. ఇందులో కాలనుగుణంగా పండగలను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. భోగి,సంక్రాంతి, కనుమ అన్నవి దక్షిణాయం నుంచి ఉత్తరాయణ ప్రయణానికి సూచికగా గుర్తించాలి. సూర్య గమనం ముందు ఇదో విశేషం.దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవుట వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు అందరు వేయటం వలన ఈ రోజుకు భోగి అనే పేరు వచ్చిందనే ప్రచారం ఉంది. శాస్త్రీయ కారణాల ప్రకారం, సూర్యుడు దక్షిణయానం కాలంలో భూమికి దూరంగా ఉండటంతో ఉష్ణోగ్రతలు తగ్గి చలి తీవ్రత పెరుగు తుంది. ఈ చల్లని వాతావరణాన్ని తట్టుకునేందుకు, చలి బాధలను తప్పించుకునేందుకు, దక్షిణా యానంలో తాము పడిన కష్టాలు, బాధలను తట్టుకున్నందుకు.. ఉత్తరాయణ కాలంలో సుఖ సంతోషాలను కోరుకుంటూ భోగి మంటలను వేస్తారు. భుగ్ అనే సంస్కృత పదం నుంచి భోగి అనే పదం వచ్చిందని చరిత్ర ద్వారా తెలుస్తోంది. భోగం అంటే సుఖం. పురాణాల ప్రకారం, శ్రీ రంగనాథ స్వామిలో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని.. దానికి సంకేతంగానే భోగి పండుగ ఆచరణలో వచ్చినట్లు పెద్దలు చెబుతారు. మరో కథనం మేరకు.. శ్రీ మహా విష్ణువు వామనుడి అవతారంలో వచ్చి బలి చక్రవర్తిని పాతాళంలోకి తొక్కింది కూడా భోగి రోజునే. ఇంకోవైపు ఇంద్రుడి పొగరును అణచివేస్తూ గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమైన రోజు కూడా భోగి రోజే అని పెద్దలు చెబుతారు. అంతేకాదు రైతుల కోసం ఈశ్వరుడు నందిని భూమికి పంపిన పవిత్రమైన రోజునే భోగి రోజు అని.. అందుకే ఈరోజు భోగి పండుగను జరుపుకుంటారు. జనవరి నెలలో చలి తీవ్రత ఎక్కువగా ఉంటుంది కాబట్టి సాధారణంగా చలి మంటలను వేసుకుంటారు. కానీ భోగి మంటలనేవి కేవలం చలి తీవ్రత నుంచి తప్పించుకునేందుకు మాత్రమే కాదు.. ఆరోగ్య ప్రయోజనాల కోసం కూడా వేస్తారు. సంక్రాంతి పండక్కి సరిగ్గా నెలరోజుల ముందు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ సమయంలో ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే భోగి మంటల్లో వేస్తారు. వీటిని కాల్చడం వల్ల గాలి శుద్ధి అవుతుంది. సూక్ష్మ క్రిములు నశిస్తాయి. మనకు శ్వాసకోశకు సంబంధించిన అనేక రోగాల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోగి మంటల్లో పిడకలతో పాటు రావి, మామిడి, మేడి, ఔషధ చెట్ల కలప, ఆవు నెయ్యి వేస్తారు. ఆవు నెయ్యి, ఆవు పిడకలను మంటల్లో వేయడం వల్ల శక్తివంతమైన గాలి విడుదలవుతుంది. అందుకే భోగి మంటలను ప్రతి పల్లెటూళ్లో విధిగా వేస్తారు. అంతేకాదు ఊళ్లో ఉండే వారందరినీ కులాలకు అతీతంగా అందరినీ ఒకచోట చేర్చి, ఐక్యమత్యం పెంచడంలో కూడా భోగి ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాదు అగ్నిదేవుడిని ఆరాధిస్తూ.. వాయుదేవునికి గౌరవం ఇచ్చినట్లు భోగి పండుగ రోజున సాయంత్రం వేళలో బొమ్మల కొలువు నిర్వహిస్తారు. ఇదే రోజున చిన్నారుల తలపై భోగి పళ్లను పోస్తారు. ఇదే రోజున బదరీ వనంలో శ్రీహరిని పిల్లాడిగా మార్చి దేవతలంతా బదరీ పళ్ల(రేగు పళ్లు)తో అభిషేకం చేశారు. అవే కాలానుగుణంగా వచ్చిన మార్పులో భోగి పళ్లుగా మారాయి. వీటితో పాటు పూలు, శనగలు కూడా కలిపి చిన్నారులపై వేయడం వల్ల వారు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతారని చాలా మంది నమ్ముతారు. సంక్రమణ మహాపర్వానికి ముందు రోజుకి ఒక ప్రాధాన్యం ఉంది. దీనికి భోగిపర్వం అని పేరు. అయితే భోగము అనే మాటకు అర్థం ఏమిటంటే అనుభవము అని. ఆనందంగా దేనిని అనుభవిస్తామో లేదా దేనిని అనుభవించడం వల్ల ఆనందం పొందుతామో దానిని భోగము అనాలి. అలాంటి భోగములు అనుభవించవలసిన రోజుని భోగి అంటారు. నిజమైన ఆనందాన్ని అనుభవించడమే నిజమైన భోగం. ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ఆనందం. సామాన్యుల ఆనందాలు వేరు. వాళ్ళకి లౌకిక విషయాలు దొరికితే అది భోగం. ఆ విషయంతో విసుగు కలిగితే మరో విషయం లభించాలని. కానీ ఏది లభిస్తే మరి ఇంకేదీ కావాలని అనిపించదో, ఏది పరిపూర్ణమైన ఆనందమో అదే నిజమైన భోగం. అలాంటి భోగం యోగం వల్లనే లభ్యం అవుతుంది. అందుకే యోగులే భోగులు కాగలరు. అలాంటి దివ్య భోగం ఈరోజున అమ్మ గోదాదేవి ఆండాళ్ళమ్మ పొందినది. అదేమిటంటే పరమాత్మ ప్రాప్తి. రంగనాథుని చేపట్టినది. రంగనాథుని అనుగ్రహాన్ని పొందినది. రంగనాథుని సాంగత్యం అనబడేటటువంటి ఆ కైవల్యానందం అనే భోగాన్ని అమ్మ పొందినది కనుక ఈరోజు భోగి అనే పేరు భక్తి సాంప్రదాయం పరంగా నిర్వచించేవారు చెబుతారు. సరిగ్గా ఈ రోజుతో ధనుర్మాసం పూర్తి అవుతున్నది. తర్వాతు రీఫ్యా నుంచి మకర మాసం వస్తున్నది సౌరమానం ప్రకారంగా. ఈ ధనుర్మాస వ్రతమంతా ఈరోజు పూర్తీ జరిగి దాని ఫలితంగా అమ్మవారు స్వామియొక్క అనుగ్రహాన్ని పొందినది.భోగి లేదా భోగి పండుగ అనునది ఆంధ్రులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ. ఆంధ్రులు పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును భోగి అంటారు. చలికాలంలో అత్యంత చలిగా ఉండే రోజు భోగి. ఈ రోజున ఆంధ్రులు మంటలు వేసి చలికాచుకుంటారు, ఈ మంటలనే భోగి మంటలు అంటారు. భోగిమంటలకు ఎక్కువగా తాటిఆకులను ఉపయోగిస్తారు. ఈ ఆకులను భోగికి కొన్ని రోజుల ముందే కొట్టుకొని తెచ్చి భోగిమంటల కొరకు సిద్ధం చేసుకుంటారు. అనేక ప్రాంతాలలో ప్రత్యేకంగా భోగిమంటల కొరకు తాటాకు మోపులను ఇళ్ళవద్దకే తెచ్చి విక్రయిస్తున్నారు. వీటితో పాటు మంటలలో మండగల పనికిరాని పాత వస్తువులను ముందురోజు రాత్రికి సిద్ధం చేసుకుంటారు. తెల్లవారుజామున సాధారణంగా 3 గంటల నుంచి 5 గంటల మధ్యన ఎవరి ఇంటి ముందువారు ఈ మంటలు వేయడం ప్రారంభిస్తారు. పండుగ నెలలో ముగ్గులు ప్రతిరోజు వేస్తారు, కాని భోగి రోజు ముగ్గు ఒక ప్రత్యేకత. రోజు వేసే ముగ్గుల కన్నా ఈ రోజు మరింత అందంగా రంగు రంగుల రంగవల్లికలేస్తారు. భోగి పండుగ రోజు పిల్లలపై భోగి పలు పండ్లు పోసి ఆశీర్వదిస్తారు, అందుచేత ఈ పళ్ళను భోగి పళ్ళు అంటారు, భోగి పళ్ళ ఆశీర్వాదాన్నీ శ్రీమన్నారాయణుడి ఆశీస్సులుగా భావిస్తారు. కొన్ని ప్రాంతాలలో భోగి రోజున రైతులు తమ సాగుభూమికి ఆనవాయితీగా కొంతమేర సాగునీరు పారించి తడి చేస్తారు, ఒక పంట పూర్తయిన తదుపరి మళ్ళీ పంట కొరకు సాగుభూమిలో నీరు పారించడాన్ని పులకేయడం అంటారు, ఆనవాయితీగా భోగి రోజున పులకేయడాన్ని భోగి పులక అంటారు.

# విగ్రహ రూపంలో ఉన్న స్వామిని పరిణమాడిన గోదాదేవి

**శ్రీరంగం,జనవరి13(నినాదం):** తిరుప్పావై, గోదాదేవి కళ్యాణానికి తమిళనాడులోని శ్రీరంగం విశేష ప్రాధన్యం ఉంది. మిగతా కళ్యాణాలతో పోలిస్తే గోదా రంగనాథుల కళ్యాణానికి ఒక విశేషం ఉంది. అన్ని కళ్యాణోత్సవాలతో స్వామికి వైభవం ఉంటే గోదా రంగనాథుల కళ్యాణంలో మాత్రం వైభవం అంతా అమ్మ గోదా దేవికే ఉంటుంది. విష్ణుచిత్తుని కూతరుగా పెరిగిన అమ్మవారు శ్రీరంగనాథుడిని వలచి వరించి స్వామిలో ఐక్యం చెందిన ఇతిహాస పురాణం ఉంది. మిగిలిన దేవతా కళ్యాణోత్సవాలతో పోలిస్తే గోదా రంగనాథుల గోదా కళ్యాణం ప్రత్యేకతకు రెండు కారణాలు ఉన్నాయి. గోదాదేవి అద్భుతమైన వ్రతాన్ని ఆచరించి, ఆ ఆచరించిన దాన్ని మన దాకా ఆచరించేట్టుగా చేసింది అందుకే 'పాడియరుళవల్ల పల్-వళై యాయ్' అని అంటుంటాం. తాను ఆచరించిన దాన్ని ఎంతో కాలం దాక ఆచరించగలిగేట్టుగా ప్రబంధాన్ని అందించింది. అది గోదా దేవి గొప్పతనం. ఇది వరకు ఇలాంటి వ్రతాన్ని గోపికలు చేసారు కానీ వారు తరువాతి వారికి ఏమి అందించలేదు శ్రీకృష్ణుని అనుభవాన్ని పొంది ఊరుకున్నారు. గోదాదేవి నిత్యం ఆచరించి తెలియచేసిన కీర్తనలే తిరుప్పావై పాశురాలుగా ప్రసిద్ధి చెందాయి. సీతమ్మ రామచంద్రుణ్ణి వివాహమాడి ఊరుకుంది, పద్మావతి అమ్మవారు శ్రీనివాసున్ని వివాహమాడి ఊరుకుంది, కానీ గోదాదేవి ఒక్కో పాటలో మనం ఏం తెలుసుకోవాలి, ఎలా తెలుసుకోవాలి, ఎలా ఆచరించాలో చెప్పింది. సీతమ్మ కానీ పద్మావతి అమ్మవారు కానీ భగవంతుణ్ణి తనవంటి కదిలే రూపంలోనే వివాహ మాడారు. కానీ గోదా దేవి



మానవకన్యగా ఉంటూ విగ్రహ స్వరూపుడైన రంగనాథున్ని వివాహమాడింది. ఆ వైభవమే తిరుప్పావైగా నెలరోజులు సాగిన తరవాత భోగి రోజు గోదాకళ్యాణంతో ముగిస్తారు. తన ఆచరణతో విగ్రహ స్వరూపుడైన భగవంతుణ్ణి కదిలేట్టు చేసుకుంది. ఇదే అమ్మవారి యొక్క గొప్పతనం. మన ఎదురుగుండా కనిపించే విగ్రహాన్ని, అది దైవమని విశ్వసించి, మనం చెప్పినట్లుగా మనం పిలిచినట్లుగా అది కదలగలుగుతుంది, పలకగలుగుతుంది అనే విశ్వాసాన్ని ఆండాళ్ తల్లి నిరూపించి చూపించింది. 'ఉలగనిల్ తోత్రమాయ్ నింద్ర శుడరే తుయిలెరాయ్', అంది అమ్మ అంటే లోకంలో కంటికి కనిపించేట్టుగా విగ్రహరూపంలో ఉండే భగవంతుడా! ఆ విగ్రహ రూపంలో నీ ప్రభావము అనుపమానము, అసమానము అని విశ్వసిస్తున్నాను అని చెప్పి భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. మూడు పనులు చేసి విగ్రహరూపంలో ఉండే భగవంతుణ్ణి కదిలేట్టు చేసింది. అవి కృష్ణమ్ ఉద్భోధ్య, కృష్ణమ్ అధ్యాపయంతి మరియూ 'కృష్ణమ్ బలాత్కృత్య భూంక్తే'. ఆయన ఏమి ఉలకకుండా పడుకుంటే మేల్కొల్పింది. చిన్న పిల్లవాడికి బెత్తం చూపి పాఠం చెప్పినట్లుగా, మనల్ని బాగుచేయడానికి, మనం తెలుసుకోవలసిన విషయాలని మనకి ఆయన ఎట్లా తెలిసేట్టు చేయాలో ఆయనకి పాఠాలు నేర్పింది. అంతే కాదు స్వామి విగ్రహరూపంలో ఉన్నా ఆయన్ని నిర్బంధించి, బంధించి, ఆయన్ని పొందింది. అందుకే ఎక్కడో శ్రీవిల్లిపుత్తూరులో ఆండాళ్ ఉంటే, శ్రీరంగంలో ఉన్న స్వామి స్పందించి అర్చకులని, రాజుని అమ్మని తీసుకురమ్మని ప్రేరేపించి రప్పించుకున్నాడు. విగ్రహంలో ఉన్న స్వామితో వివాహమని తెలియగానే జనాలు తండోపతండా లుగా తరలి వచ్చి ఆశ్చర్యపోయినందుకే ఆ వీదికి చిత్ర వీది అనే పేరు ఏర్పడిపోయింది. తరువాత వీది ఉత్తరవీది, అక్కడ ఉన్న స్వామి అమ్మని వివాగమాడి గోదాదేవిని తనలో చేర్చుకున్నాడు. మానవకన్యగా ఉన్న ఆండాళ్ తల్లిని ఉత్సవ మూర్తిగా మలచి తానూ ఉత్సవ మూర్తిగా శ్రీవిల్లిపుత్తూరులో కలిసి ఉన్నాడు. శ్రీరంగనాథున్ని వివాహమాడటంతో సీతారాములకే ఇలవేల్పు అయ్యింది. సీతారాములకి తరువాతి కాలంలో అవతరించినా వారికి ఇలవేల్పు అవడం అమ్మ గొప్పతనం. ఈ సందర్భంగా శ్రీరంగంలో గోదా కళ్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తారు.

# భోగి మంటలు రకరకాల ఆచారాలు

**-సుగంధ ద్రవ్యాలను వేయడం మంచిది**

**విజయవాడ,జనవరి13(నినాదం):** సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే పండుగ భోగిగా భావిస్తారు. ఈ భోగి పండుగ రోజును భోగభాగ్యాలు ఇచ్చే విశేషమైన పర్వదినంగా భావిస్తారు. ఈ పండగ రోజున అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి భోగి మంటలు వేస్తారు. భోగి పండుగ రోజు పిడకలు వేసి మంటలు వేస్తారు. గోదావరి జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో భోగిమంటలు వేయడం ఆనవాయితీ. కొందరు పాతవస్తువులు ఇందులో వేసి పీడ వదులుతుందని నమ్ముతారు. అయితే భోగి మంటల్లో కొన్ని పదార్థాలను ఒక మూటగా కట్టి వేయడం వల్ల ఏడాదింతా శుభ ఫలితాలు కలుగుతాయని.. సకల పీడలు దరిద్రాలు పోతాయని పండితులు చెబుతున్నారు. మనలో చాలా మందికి భోగి మంటలు ఎందుకు వేస్తారో తెలియదు. ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం కాబట్టి పాత వస్తువులు, చెత్తా చెదారం వేసి వీధుల్లో మంటలు పెడతారు. కానీ పురాణాల ప్రకారం భోగి మంటల వెనుక ఒక కథ ఉంది. అదేమిటంటే.. పూర్వం రురువు అనే రాక్షసుడు ఉండేవాడట. ఆ రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి కఠోర తపస్సు చేయగా.. బ్రహ్మదేవుడి కరుణించి



ప్రత్యక్షమయ్యాడట. ప్రత్యక్షమై నీ కోరిక ఏంటో చెప్పమని రురువు రాక్షసుడిని అడిగాడట. అప్పుడు ఆ రాక్షసుడు తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని బ్రహ్మదేవుడిని అడిగాడట. ఆ కోరికను బ్రహ్మదేవుడు అంగీకరించలేదట. అప్పుడు ఈ రాక్షసుడు ఎవరైనా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి, అవి బాగా మంటగా వేసి ఆ మంటల్లో నన్ను తోస్తేనే మరణించేలా వరం ఇవ్వండి అని బ్రహ్మదేవుడిని కోరాడట. దానికి బ్రహ్మదేవుడు అంగీకరిస్తాడట. అలా రాక్షసుడు మిగిలిన సమయాల్లో మరణించకుండా వరం పొందుతాడట. ఆ వర గర్వంతో దేవతలందరినీ ఎంతో ఇబ్బంది పెట్టేవాడట. ఆ బాధలు భరించలేని దేవతలు అందరూ ఏకమై ధనుర్మాసంలో 30 రోజుల పాటు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి.. వాటిని బాగా ఎండిన తర్వాత మంట వేసి.. ఆ మంటలో రురువు రాక్షసుడిని తోస్తారట. అలా ఆ రాక్షసుడి పీడ విరగడైందని.. అప్పటి నుంచి భోగి పండుగ రోజు భోగి మంటలు వేసుకోవడం ఆచారంగా వస్తోందని ఒక కథనం. అంతే కాకుండా ఈ భోగి మంటలు వేయడం వెనుక వైజ్ఞానిక రహస్యం కూడా ఉంది. అదేమిటంటే రురువు అంటే సూక్ష్మక్రిమి అని కూడా అర్థం వస్తుంది. కాబట్టి భోగి మంటలు చలికాలంలో వాతావరణంలో ఉండే సూక్ష్మక్రిములన్నీ తొలగిపోవడానికి తోడ్పడతాయనే సందేశం కూడా అందిస్తుంది. అలాగే మనలోని చెడు గుణాలన్నింటినీ కూడా పండుగ రోజు భోగి మంటల్లో కాల్చేయాలని కూడా చెబుతారు. క ఎర్రటి వస్త్రం తీసుకని అందులో కొంచెం కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు ఉంచాలి. ఆ ఎర్రటి వస్త్రాన్ని బాగా మూటకట్టి భోగి మంటల చుట్టూ 3 ప్రదక్షిణలు చేసి.. ఆ మూటను భోగి మంటలో వేయాలి. ఇలా చేయడం వల్ల జాతక దోషాలు తొలగిపోతాయని పండితులు చెబుతున్నారు. అలాగే బాగా అదృష్టం కలిసివస్తుందట. ఈ పరిహారం పాటించడం వల్ల ఈ ఏడాదంతా కుటుంబం సంతోషంగా ఉండటమే కాకుండా ఆర్థిక సమస్యలు తొలగిపోతాయని కూడా చెబుతున్నారు.గ్రహ దోషాలు తొలగి పోవాలంటే.. భోగి పండుగ రోజు ఒక పరిహారం చేయాలని పండితులు చెబుతున్నారు. అదేమిటంటే భోగి మంటల సమయంలో మంటల పక్కన ఒక బిందెడు నీళ్లను ఉంచి.. ఆ నీళ్లు బాగా వేడైన తర్వాత ఆ నీటితో స్నానం చేయడం వల్ల గ్రహ దోషాలు తొలగిపోతాయని చెబుతున్నారు. అయితే ఇవన్నీ ఎలా ఉన్నా ఆయా ప్రాంతాల ఆచారాల మేరకు భోగిమంటలు వేస్తుండారు.

# నేటితో ముగియనున్న ధనుర్మాస వ్రతం

**తిరుమల,జనవరి13(నినాదం):** సూర్యుడు ఏడాదిలో ప్రతి నెలా ఒక్కో రాశిలో సంచరిస్తుంటాడు. సౌరమానం ప్రకారం సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ నెలను ఆ రాశి పేరుతో పిలుస్తారు. సూర్యుడు ధనస్సు రాశిలో ప్రవేశించి మళ్లీ మకర రాశిలోకి వెళ్లే వరకూ ఉన్న సమయమే ధనుర్మాసం. దక్షిణాయనం దేవతలకు రాత్రి. ఉత్తరాయణం పగలు. ఉత్తరాయణం ముందు వచ్చే ధనుర్మాసం దేవతలకు బ్రాహ్మీ సమయం. సూర్యదేవుడు ధనుస్సురాశిలో ప్రవేశించడంతో మొదలై భోగిపండుగ రోజువరకూ, సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించేంతవరకూ ఉండే మాసం ధనుర్మాసంగా ఆచరించారు. వైష్ణవ సాంప్రదాయంలో అత్యంత పవిత్రమైన మాసం ఇది. అందుకు గత నెల రోజులుగా వైష్ణవాల యాల్లో తిరుప్పావై ప్రవచనాలు సాగాయి. భోగిరోజు గోదా కళ్యాణంతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయి. ఈ మాసమంతా వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. గోదాదేవి రచించిన 'తిరుప్పావై' ని ఈ మాసం రోజులు పఠించారు. ముఖ్యంగా కలియుగ



వైకుంఠమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల రోజులు సుప్రభాతానికి బదులుగా తిరుప్పావైని పఠించారు. అటువంటి పవిత్రమైన ధనుర్మాసంలో శ్రీమహావిష్ణువును 'మధుసూదనుడు' అనే పేరుతో పూజించడం ఆనవాయితీ.

శ్రీరగంలో ధనుర్మాస ఉత్సవాలకు ప్రత్యేకత ఉంది. అక్కడి శ్రీరంగనాథుడి కోవెలలో ధనుర్మాస ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ధనుర్మాసం మొత్తం ఇంటి ముందు ఆవుపేడను కలిపిన నీటిని చల్లి బియ్యపుపిండితో అందమైన ముగ్గులు పెట్టి, ముగ్గుల మధ్యలో ఆవు పేడతో చేసి, పసుపు, కుంకుమలు, వివిధ పూలను అలంకరించిన గొబ్బిళ్ళను ఉంచాలి. ఈ విధంగా చేయడం వల్ల కన్యకు మంచి భర్త లభిస్తాడు, సౌభాగ్యం కలకాలం వర్ధిల్లుతుంది అని నమ్మకం. గోదాదేవి కల్యాణం, కాత్యాయని, శ్రీవ్రతం చేస్తే సకలశుభాలు కలుగుతాయని భక్తులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. తెల్లవారుజామున నిద్రలేచి భక్తిశ్రద్ధలతో ప్రతిమను తయారుచేసి నారాయణుడి ఆవాహన పూజలు చేస్తారు. రోజూ పూజకు పంచామృత స్నానం, తులసి దళాలతో అర్చన, నైవేద్యాలుగా నెయ్యి, బియ్యం, బెల్లం, మిరియాలు, పెసరపప్పు, పొంగలి, జీలకర్ర వేసి తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించాలి. ధను ర్మాసం ప్రారంభమైన నాటి నుంచి పక్షం రోజులు ఈ నైవేద్యాలను, మిగిలిన పక్షం రోజులు దద్ధోజ నాన్ని నైవేద్యంగా సమర్పించాలి. సూత, శౌనకాది మహామునులు వ్రత విధానాన్ని బోధించినట్లు పురాణాలు వెల్లడిస్తున్నాయి. ధనస్సు సంక్రమణం మొదలు మకర సంక్రమణం వరకు వ్రతాన్ని ఆచరిస్తారు. దీనిని కాత్యాయనీ వ్రతంగా కొందరు ఆచరిస్తారు. ధనుర్మాసంలో గోదారంగనాథ స్వామిని ఆరాధించడం మూలంగా సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ మాసంలో పాశురాలను చదవడం వల్ల ఎంతో పుణ్యఫలం లభిస్తోంది. ధనుర్మాస వ్రతం ఆచరించడం వలన చాలా పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. మాసం రోజులు భగవంతుడిని ఆరాధించి పుణ్య ఫలాలను పొందాలని పండితులు సూచిస్తున్నారు.

# "కార్పోరేట్ కంపెనీల చేతిలో వ్యవసాయం"

1990 కి పూర్వం భారతదేశ వ్యవసాయం స్వయం సమృద్ధి సాధించి రైతులే శాస్త్రవేత్తలుగా, రైతుల ఇండ్లే విత్తన భాండాగారాలుగా విలసిల్లి వ్యవసాయం మరియు గ్రామాలు ఎవరి మీద ఆధారపడకుండా 'మూడు పూలు ఆరు కాయలుగా' నడిచేవి. హరిత విప్లవంతో పంటలలో దిగుబడి పెరిగిన మాట వాస్తవమే! కానీ రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకం పెరిగింది. 1990 తర్వాత నూతన ఆర్థిక సరళీకృత విధానంతో వ్యవసాయ రంగంలోకి పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల రూపంలో విత్తనాల కంపెనీలు, పెస్టిసైడ్స్, ఎరువుల కంపెనీలు, రైస్,ఆయిల్ మిల్లులు, వ్యవసాయ పనిముట్ల తయారు చేసే కంపెనీల రూపంలో వ్యవసాయ రంగంలోకి ప్రవేశించి ఈరోజు ఆ కార్పొరేట్ కంపెనీలన్నీ వ్యవసాయ రంగాన్ని శాసిస్తున్నాయి. ఒకప్పుడు ఏ రైతు ఇంట్లో చూసిన అన్ని రకాల విత్తనాలు ఉండే! ఆ రైతు ఇల్లు ఒక విత్తన భాండాగారమే! ఇప్పుడు ఏ రైతు ఇండ్లలో చూసిన బియ్యం బస్తాలు తప్ప ఏ ఒక్క విత్తనం కూడా నిల్వ పెట్టుకోకుండా చేశాయి విత్తన కంపెనీలు... గతంలో రైతులందరి దగ్గర పశు సంపద పుష్కలంగా ఉండి పశువుల నుండి వచ్చే పేడను మరియు చెట్లు చేమల నుండి వచ్చే చెట్ల కొమ్మలను పంటలకు ఎరువులుగా ఉపయోగించి ప్రకృతి మరియు సేంద్రియ వ్యవసాయం ఆధారంగా పంటలు పండించేవారు. కానీ ఈరోజు ఇంటికి సంబంధించిన కూరగాయలను పెట్టుకోవాలన్నా దగ్గరలో ఉన్న పట్టణానికి వెళ్లి విత్తన షాపులలో విత్తనాలు తెచ్చుకొని కూరగాయలు పెడుతున్నాము అంటే కార్పొరేట్ కంపెనీలు మన ఇంట్లో ఉండే విత్తనాలను లాగేసుకొని మన పాలకూర విత్తనాల కోసం పట్నం పోవాల్సి వస్తుంది. ఈరోజు ప్రతి పంట పెట్టడానికి విత్తనాల కంపెనీల మీద ఆధారపడడం, ఆధారపడేటట్లు చేసిన ప్రభుత్వాలు, కార్పొరేట్ కంపెనీలు ప్రజల జీవన విధానాల పైన పెత్తనం సాధిస్తున్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ మధ్యకాలంలో ఇండిగో విమాన సంస్థ విమానాలను రద్దు చేస్తే విమాన



ప్రయాణికులకు ఏ పరిస్థితి వచ్చిందో (ఒక పెళ్లైన కొత్తజంట విమానం రద్దు అయితే ఆన్లైన్లో రిసెప్షన్ చేసుకున్న సంగతి) మనం కల్లారా చూసాం! వ్యవసాయ రంగంలో వేర్లు పాతుకపోయినా కార్పొరేట్ కంపెనీలు విత్తనాలను, ఎరువులను, పురుగుల మందులను ఒక పంటకు రైతులకు అందించకపోతే మన వ్యవసాయం పరిస్థితి ఏమిటి? సుమారు 145 కోట్ల జనాభాకు కడుపు నిండేది ఎలా అని తలుచుకుంటేనే భయం వేస్తుంది? ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఆవులు, గేదెలు, కోళ్లు, గొర్రెలు, మేకలు సమృద్ధిగా ఉండి వాటి నుండి వచ్చిన పాలు, పెరుగు వెన్న, నెయ్యి, మాంసం పట్టణాలకు,నగరాలకు ఎగుమతి చేసే పల్లెటూర్లు ఇవాళ పట్టణాల నుంచి పల్లెటూర్లకు దిగుమతి అవుతున్నవి అంటే కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయ రంగం పైన ఎంత ప్రభావాన్ని చూపుతున్నాయో! అర్థమవుతుంది. నేటి యువతకు సల్ల,వెన్న అంటే ఏమిటో అవి వేటి నుండి వస్తాయో! దాన్ని ఎట్లా తయారు చేస్తారో కూడా తెలియదు.

(సల్ల చేయడం,సల్ల కవ్వం అంటే తెలియదు.)

30 సంవత్సరాల క్రితం ఆ గ్రామాలలో రైతులందరికీ దగ్గర పాలిచ్చే బర్రెలు, ఆవులు, ఊరుకోళ్ళు ఉండేవి. కానీ ఇవ్వాలా గ్రామాలలో ఎడ్లను, బర్రెలను,ఆవులను పెంచడానికి రైతులు ఎవరు ఇష్టపడడం లేదు. వాటిని పెంచితే పొద్దంతా వాటితో ఒక మనిషి ఉండాలని, ఒకరోజు కూలి చేసుకుంటా 500 రూపాయలు వస్తాయని దాని కంటే షాపులలో కొనుగోలు చేయడం మంచిదని భావించి గ్రామాల నుండి పశు సంపద, పాలు దూరమైనాయి. గ్రామాలలో ఉదయం పాల కేంద్రం వద్ద పాలు లభిస్తే ఒకటి,రెండు గంటల తర్వాత ఊర్లలో పాలు దొరికే పరిస్థితి లేదు! కానీ గ్రామాలలో సైతం కూరగాయలు,పాలు, పెరుగు,మాంసం లాంటి వస్తువులు దొరకక పై వస్తువులన్నీ పట్టణాల నుండి వచ్చి గ్రామీణ ప్రాంతాల దుకాణాలలో 24 గంటలు అందుబాటులో ఉంటున్నాయి. గ్రామాలలోని దుకాణాలలో పాలు, పెరుగుతో పాటు బియ్యం బస్తాలు అమ్మడం అంటే కార్పొరేట్ కంపెనీలు ఎక్కడిదాకా విస్తరించాయో మనకు అర్థమవుతుంది.ఒకప్పుడు పంటలను సేంద్రియ మరియు ప్రకృతి వ్యవసాయం చేసి పంటలు పండించే వారు. కానీ ఇప్పుడు వ్యవసారంగాన్ని పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్, విత్తనాల కంపెనీలు వ్యవసాయ రంగాన్ని ఏలుతున్నాయి.కనీసం రైతులకు కూడా వారి ఇంటికి సరిపోయే పంటలను పురుగుల మందులు, రసాయనిక ఎరువులు లేకుండా పంట పండించుకోలేని స్థితికి రైతులు వచ్చారు. కానీ ఇప్పుడు ఆరోగ్యం పేరుతో సామాజిక అవగాహన ఉన్న మరియు చదువుకున్న సమాజం ప్రకృతి, సేంద్రియ పద్ధతి ద్వారా పండించిన ఆహార పంటలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ఆరోగ్యానికి కాపాడుకునే పనిలో పడ్డారు. "చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న" చందంగా మన దేశ వ్యవసాయ రంగం ఉంది. గతంలో ఉండే వ్యవసాయ రంగాన్ని నాశనం చేసి ఇప్పుడు మళ్ళీ ప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మల్లాలని ఉపన్యాసాలు ఇస్తూ రైతులకు సూచనలు చేస్తున్నారు సరే! సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయానికి పశుసంపద, సేంద్రియ ఎరువులు దూరం చేసి నేడు రైతులు కూడా పశు సంపదను పెంచడానికి ఎరువుల్ని సేకరించడానికి సిద్ధంగా లేరు. దీనికి తోడు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయంతో కొన్ని పంటల వరకు దిగుబడి తక్కువగా వస్తుంది, ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? రైతులే ఎందుకు భరించాలి? ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ తో భూమిలో భూసారం నాశనం అవుతుంది. 2050 వరకు భూమిలో పంటలు పండే పరిస్థితి లేదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ పాత పద్ధతిలో వ్యవసాయం చేస్తే రైతులకు గిట్టుబాటు అవుతుందా! ఆ పండిన పంటకు రైతులకు లాభసాటి ధర ప్రభుత్వాలు ఇస్తాయా? దిగుబడులు తక్కువ వచ్చినన్ని రోజులు ఆ నష్టాన్ని ఎవరు భరించాలి? ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం వైపు మళ్ళించే ప్రయత్నాలు చేస్తే వ్యవసాయంతో వ్యాపారం చేస్తున్న కార్పోరేట్ కంపెనీలు ఊరుకుంటారా!

ఈ కార్పోరేట్ కంపెనీల మీద ఆధారపడ్డ

**వ్యవసాయం వలన నష్టాలు:**

పెట్టుబడులు పెరగడంతో రైతుల ఆత్మహత్యలకు పెరుగుతున్నాయి. పెస్టిసైడ్స్ రసాయనకేరువులు వాడ మూలంగా భూమిలో సేంద్రియ కర్బనం తగ్గిపోతుంది.వ్యవసాయ రంగం కార్పోరేట్ కంపెనీ మీద ఆధారపడడం.దేశీ విత్తనాలు కనుమరుగవుతున్నాయి.

**-పులి రాజు,**
**సామాజిక కార్యకర్త, 9908383567.**

భోగిపళ్లు పోయడం

# తెలుగువారి ఆచారం







**రాజమహేంద్రవరం, జనవరి 13 (నినాదం):** తెలుగు ప్రజలు జరుపుకొనే ముఖ్యమైన పండుగ సంక్రాంతి. ఈ పండుగను మూడు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారు. ఈ మూడు రోజుల్లో తొలి రోజును భోగి పండుగగా.. రెండో రోజును మకర సంక్రాంతి పండుగగా.. మూడో రోజును కనుమ పండుగగా పిలుస్తారు. అయితే.. ఈ భోగి పండుగ రోజు ఆచరించే ప్రధానమైన ఆచారాల్లో భోగి మంటలు వేయడమే కాకుండా భోగి పళ్లు పోయడం కూడా ఉంటుంది. భోగి పండుగ రోజు సాయంత్రం పెద్దలు తమ ఇంట్లోని ఐదు లేదా ఆరేళ్లలోపు చిన్నారుల తలపై రేగుపళ్లు పోస్తారు. వీటినే భోగి పళ్లు అంటారు. ఈ భోగి పండ్ల కోసం రేగు పండ్లు, చెరుకు గడలు, బంతిపూల రెక్కలు, చిల్లర నాణెళిలు తీసుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శనగలు, చిటికెడు పసుపు, కొన్ని బియ్యం కూడా కలుపుతారు. ఈ భోగి పండుగ రోజున సాయంత్రం పూట చుట్టుపక్కల ఉండే పెద్దవాళ్లను పిలిచి వారితో పిల్లలకు దిష్టి తీయిస్తారు. గుప్పిట నిండా భోగి పళ్లు తీసుకుని మూడుసార్లు పిల్లల చుట్టూ తిప్పి తలపై పోస్తారు. వాటిని పిల్లలు ఆనందంగా ఏరుకుంటారు.భోగి పీడ తొలగాలంటే శాస్త్రం ఒక ఉపదేశం చేసింది. అదేమిటంటే.. చెరుకు ముక్కలు, రేగు పండ్లు, పైసలు ఈ మూడింటిని కలిపి చిన్న పిల్లల్ని కూర్చొబెట్టి దిగదుడుపు తీసి తలపై నుంచి కిందకి వదిలేస్తారు. ఇలా చేయడం వల్ల భోగి పీడ తొలగిపోయి.. వాళ్లు భోగం అనుభవించడానికి కావల్సిన శక్తిని పొందుతారని నమ్మిక. సాధారణంగా చిన్న పిల్లలకు నర దృష్టి , గ్రహపీడ కలుగుతూ ఉంటుంది. చిన్న పిల్లల తలపై భాగంలో బ్రహ్మరంధ్రం ఉంటుంది. కాబట్టి తలపై భోగి పండ్లు పోసి ఆ బ్రహ్మరంధ్రాన్ని ప్రేరేపితం చేస్తే పిల్లల్లో జ్ఞానం పెరుగుతుంది. అంతే కాకుండా భోగి పండ్లను విష్ణుమూర్తి స్వరూపంగా భావిస్తారు. కాబట్టి రేగి పళ్ళు పిల్లల తలపై పోయడం వల్ల శ్రీమన్నారాయణుడి ఆశీస్సులు లభిస్తాయని, పిల్లలపై ఉన్న చెడు దృష్టి తొలిగిపోతుందని చెబుతారు. అంతే కాకుండా సూర్యభగవానుడి ఆశీస్సులు పిల్లలకి ఉండాలనే సూచనగా కూడా ఈ భోగి పళ్లు పోస్తారు. ఇంకా రేగు పళ్ళతో పాటు బంతిపూల రెక్కలని కూడా వాడటం వల్ల పిల్లల చుట్టుపక్కల ఉండే క్రిములు మాయమైపోతాయట. క్రిములను చంపడమేనది బంతిపూలకి ఉన్న ప్రాథమిక లక్షణంగా చెబుతారు. అంతే కాకుండా చర్మ సంబంధమైన వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించే లక్షణం కూడా వీటికి ఉంటుందట.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**- సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్**

**- రేగడి మద్దికుంటలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం..**



**సుల్తానాబాద్, జనవరి 14(నినాదం):** ఉచిత వైద్య సేవలు అభినం దనీయమని రేగడి మద్దికుంట సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్ అన్నారు.మంగళవారం సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామంలో సన్‌రైజ్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వ హించారు. ఈ వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభిం చిందని 260 మందికి వైద్య పరీక్షలు చేసిన ట్లు గ్రామ సర్పంచ్ బోయిని లావణ్య శ్రీనివాస్ తె లిపారు. బీపీ, షుగర్, థైరాయిడ్ వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మం దులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ, గ్రామంలో ఇలాంటి ప్రత్యే క వైద్య శిబిరాలు తరచుగా నిర్వహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, ఉచిత వైద్య సేవ లు అందించిన సన్‌రైజ్ హాస్పిటల్ వైద్య బృందా నికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపు తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డా. కిర ణ్ కార్డియాలజిస్ట్, డా. సురేష్ జనరల్ మెడిసిన్, ఏరియా మేనేజర్ పల్ల మనోహర్, సుద్దాల మాజీ సింగిల్ విండో చైర్మన్ గడ్డం మహిపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ ముమ్మాడి మమత వేణు, వార్డు సభ్యు లు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### క్రైస్తవులకు ఇచ్చిన మాట

# నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఎంసిపిఎఫ్ అధ్యక్షులుఐతు డేవిడ్**



**మంథని టౌన్ జనవరి-13(నినాదం):** క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిల అలంకరణ కొరకు నిధులు కేటాయిస్తామని క్రైస్తవ మతస్తులకు రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఇచ్చి మాట నెరవేర్చిందని ఎంసీపీఎఫ్ అధ్యక్షులు ఐతు డేవిడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు.సోమవారం రాత్రి శివ కిరణ్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశం లో రూ. 30 వేల చెక్కును రాష్ట్ర ఐటి పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల మంత్రివశ్రీధర్ బాబు చేతుల మీదుగా అందుకున్న క్రైస్తవ లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం సి పి ఎఫ్ కమిటీ గౌరవ అధ్యక్షులు ఐ .ఎలీషా, అధ్యక్షులు ఐ. డేవిడ్ , ఉపాధ్యక్షులు ఎస్. జయరాజ్ , కార్యదర్శి కన్నూర్ అశోక్, జాయింట్ కార్యదర్శి జోషి, కోశాధికారి ఆరుమల్ల దైవ కృపాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సిహెచ్. సుదర్శన్, కె.జోసెఫ్ ,మంథని నవీన్ కుమార్, జిల్లా సంక్షేమ మైనారిటీ సీనియర్ సహాయకులు ఆఫ్సన్ ఆభరర్,మంథని నియోజకవర్గ పాస్టర్లు మధుసూదన్, రవీందర్, జక్కయ్య, దూడపాక మహేష్ లు ఉన్నారు. రూ. 30 వేల చెక్కును అందజేసిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు క్రైస్తవ మైనారిటీ లు కృతజ్ఞతలు తెలిపారు.

# 108 అంబులెన్స్ మంజూరు చేయాలని డి ఎం హెచ్ ఓకు వినతి

**జూలపల్లి సర్పంచ్ పాటకుల అనూష**



**సుల్తానాబాద్, జనవరి 13 (నినాదం):** జూలపల్లి మండలకేంద్రానికి108అంబులెన్స్ మం జూరు చేయాలని జిల్లా వైద్యాధికారి కి సర్పంచ్ పాఠకుల అనూష వినతి పత్రం అందజేశారు. అ నంతరం ఆమె మాట్లాడుతూ, జూలపల్లి మండ లంలో 13 గ్రామాల ప్రజలు అత్యవసర వైద్య సేవ ల కోసం పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు వెళ్తుంటా రని అన్నారు. సుమారు 30 కిలోమీటర్ల మేర వె ళ్ళవలసి వస్తుందని రాత్రింబగలు 108 వాహనం లేక 13 గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడు తున్నారని అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు అ త్యవసర వైద్య సేవ నిమిత్తం ప్రజల సమస్యలను దృష్టి పెట్టుకొని జూలపల్లి మండల కేంద్రానికి 108 అంబులెన్స్ ని మంజూరు చేయాలని ఆమె కోరా రు.

# గ్రామపంచాయతీ పరిధి, సర్వే నెంబర్లు సరిచేయండి

***షాబాద్ ఎమ్మార్వో కి వినతి పత్రం అందించిన, నాగర్ గూడ ప్రజలు***

**చేవెళ్ల జనవరి 13 (నినాదం):** గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉన్న నాగర్ గూడ గ్రామాన్ని నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేశారు. అనంతరం 2018 లో విడుదల చేసిన గెజిట్ లొ నాగర్ గూడ గ్రామపంచాయతీ రెవెన్యూ సర్వే నెంబర్లు పొరపాటున తాళ్లపల్లి గ్రామపంచాయతీలో పడ్డాయి. తాళ్లపల్లి రెవెన్యూ సర్వే నెంబర్లు నాగర్ గూడ గ్రామ పంచాయతీలో పడ్డాయి. పొరపాటుగా పడ్డ రెవెన్యూ సర్వేనెంబర్ లను సరిచేయాలనీ, షాబాద్ ఎమ్మార్వో అన్వర్ కి నాగర్ గూడ, గ్రామ సర్పంచ్ బండ స్వరూప మహేందర్ గౌడ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేశారు.



### శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో వసంత పంచమికి

# ఎమ్మెల్యే రామారావు పటేల్ కి ప్రత్యేక ఆహ్వానం



**నిర్మల్ ప్రతినిధి, (బాసర) జనవరి13.(నినాదం):** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో రానున్న వసంత పంచమి ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కి ఆలయ అధికారుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మరియు అర్చకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాసర ఆలయం రాష్ట్రంలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని, వసంత పంచమి వంటి పవిత్ర పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. వసంత పంచమి మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులకు మౌలిక సదుపాయాలు అందించాలని, క్యూ లైన్ లో నిలబడిన స్త్రీలకు అక్కడక్కడ ఫిడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ఏటువంటి అవాంఛనీయమైన ఘటనలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను సూచించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



### సుల్తానాబాద్ మున్సిపల్ లో...

# 20 కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు

**ప్రతి ఇంటికి సిసి రోడ్డు నిర్మాణం - పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు - 6,7, 8, 9 వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ**



**సుల్తానాబాద్, జనవరి 13(నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో 20 కోట్లతో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రతి ఇంటికి సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరు గుతుందని పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణారావు హామీ ఇచ్చారు.మంగళవారం సు ల్తానాబాద్ మున్సిపల్ పరిధి లోని 6,7,8,9 వార్డు ల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూ తన నిర్మాణాలకు స్థానిక నాయకులతో కలిసి శని వారం భూమి పూజ శంకుస్థాపనలు చేసి లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ,అర్హులం దరికీ ఇందిరమ్మ ఇళ్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పట్టణంలో సొంతిల్లు లేని పేద ప్రజలు అనేక మంది ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఇంటి ఓనర్లను చేస్తామని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇల్లుకూడా అందించిన పాపాన పోలేదని, ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారికి ఇంది రమ్మ ఇళ్లు మంజూ రు చేయడం జరిగిందని అన్నారు .పట్టణాన్ని కోట్లాది రూపాయలతో అత్యంత అద్భుతంగా తీర్చి దిద్దామన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో శరవేగం గా అభివృద్ధి పనులు చేపట్టినట్లు, మున్సిపల్ పూ ర్తిగా సుందరంగా మారుతుందన్నారు. రానున్న రోజుల్లో మిగిలిన అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఏర్పాటు చేస్తామన్నా రు. అన్ని వార్డులలో గతంలో ఎన్నడూ లేని విధం గా సుల్తానాబాద్ మున్సిపల్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపా ల ప్రకాష్ రావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూట్ల వరప్రసాద్, గాజుల రాజమల్లు, పట్టణ అధ్యక్షులు వేగోళం అ బ్బయ్య గౌడ్, బిరుదు కృష్ణ, చింతల రాజు, కుమా ర్ దేవేందర్, అమిరిశెట్టి రాజలింగం, పడాల అజ య్ గౌడ్, తొర్రి కొండ ప్రభాకర్, దున్నపోతుల రాజయ్య, మమ్మద్ రఫీక్, పైముద్దీన్, ఫరూక్, మోబిన్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, హౌసిం గ్ డీఈ, ఏఈ నవ్యతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, తదితరులు పా ల్గొన్నారు.

# భీంగల్ మున్సిపల్ కార్యాలయం వద్ద హైడ్రామా

**- దళిత మహిళల ఆత్మహత్యాయత్నం**

**- అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా ఒంటిపై డీజిల్ పోసుకున్న బాధితులు**

**- అడ్డుకున్న పోలీసులు.. తృటిలో తప్పిన ప్రాణాపాయం**




**ఆర్మూర్, జనవరి 13 (నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మున్సిపల్ కేంద్రం మంగళవారం ఉదయం రణరంగంగా మారింది. గత కొన్ని రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నా అధికారులు కనికరించడం లేదం టూ 10వ వార్డుకు చెందిన ఇద్దరు దళిత మహిళలు మున్సి పల్ కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. అధికారుల మొండి వైఖరిపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ చేపట్టిన ఈ నిరసనతో కార్యాలయ ప్రాంగణంలో హైడ్రామా నెలకొంది. తమ వార్డులోని సమస్యలపై అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. మున్సిపల్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గత కొన్ని రోజులుగా బాధితులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరం వద్దకు వచ్చి కనీసం మాట్లాడే ప్రయత్నం కూడా అధికారులు చేయకపోవడంతో మహిళలు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. న్యాయం జరగని పక్షంలో ప్రాణత్యాగానికైనా సిద్ధమంటూ వారు మంగళవారం కార్యాలయం ముందే డీజిల్ బాటిళ్లతో చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న మహిళలు ఒక్కసారిగా తమ వెంట తెచ్చుకున్న డీజిల్ ను ఒంటిపై పోసుకున్నారు. నిప్పు అంటించుకునే లోపే అక్కడే బందోబస్తులో ఉన్న పోలీసులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించారు. బాధితులను వెంటనే అడ్డుకుని,వారి చేతుల్లోని డీజిల్ బాటిళ్లను లాక్కున్నారు. పోలీసుల సకాలంలో స్పందించడంతో ఒక పెద్ద ప్రమాదం తప్పినట్లయింది. ఈ క్రమంలో పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య తీవ్ర తోపులాట జరగడంతో పరిసరాల్లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఘటన అనంతరం బాధితులు మాట్లాడుతూ.. "మేము దళితులమని మా సమస్యలను పట్టించుకోవడం లేదు. అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. ప్రాణాలు పోయినా సరే మాకు న్యాయం జరిగే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదు" అని హెచ్చరించారు.విషయం తెలుసుకున్న భీంగల్ మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితులను అదుపులోకి తీసుకుని వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. వారి సమస్యలను విన్న అధికారులు, పరిష్కరిస్తామని హామీ ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ బాధితులు ససేమిరా అన్నారు. ప్రస్తుతం మున్సిపల్ కార్యాలయం వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించారు. బాల్కొండ నియోజకవర్గంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

### మంగళవారం నుండి

# అరైవ్ అలైవ్-2026 ఉద్యమం ప్రారంభం

- రాష్ట్ర వ్యాప్తంగా 10 రోజుల రోడ్డు భద్రతా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు
- రత్నాపూర్ కాండ్లి, నిర్మల్ పట్టణంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం
- హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరి ధరించాలి
- డ్రంక్ అండ్ డ్రైవ్, కేర్‌లెస్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్ అస్సలు చేయొద్దు



**నిర్మల్ ప్రతినిధి,జనవరి 13.(నినాదం):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణ భద్రతను కాపాడాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖలు సంయుక్తంగా "అరైవ్ అలైవ్ – 2026" పేరిట ఈరోజు నుండి రాష్ట్ర స్థాయి 10 రోజుల రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమం తెలంగాణ డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి ఐపీఎస్ పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా, మంగళవారం నిర్మల్ గ్రామీణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నాపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ హాజరై గ్రామీణ రోడ్డు భద్రత దినం సందర్భంగా గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.అంతే కాకుండా నిర్మల్ పట్టణంలోని గెలాక్సీ ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లకు, ఇంకా మిగతా వాహన దారులకు, ఈ రెండు ప్రదేశాల్లో ప్రజలకు ఈ రోడ్డు భద్రత నియమాల గురించి క్లుప్తంగా వివరించారు. హెల్మెట్ వినియోగం, సీటుబెల్ట్ ప్రాధాన్యత, ఫస్ట్ ఎయిడ్ వినియోగం, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి కూలంకుషంగా వివరించారు. అంతే కాకుండా ప్రమాద బాధిత కుటుంబాలతో పరస్పర చర్చలు,అవగాహన కల్పించి, రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ట్రాఫిక్ నిబంధనలు గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, టౌన్ ఇన్స్పెక్టర్ నైలు, రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, ఎస్.బి. ఇన్స్పెక్టర్ సమ్మయ్య, రవాణా ఇన్స్పెక్టర్,ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది, వైద్యాధికారులు,గ్రామాధికారులు, గ్రామస్థులు, ఆటో డ్రైవర్లు, మిగతా వాహన దారులు,ప్రజలు పాల్గొన్నారు.

### 16న రాష్ట్ర ముఖ్యమంత్రి రాక ను విజయవంతం చేయాలని

# అధికారులకు దిశా నిర్దేశం చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 13.(నినాదం):** ఈ నెల 16న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మామడ మండలం పొన్కల్ గ్రామంలో సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవం, హెలిప్యాడ్ నుంచి బహిరంగ సభ ప్రాంగణానికి వెళ్లే వాహన శ్రేణి, సభ నిర్వహణ ఏర్పాట్లపై అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. సదర్మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవం, బహిరంగ సభ ప్రాంగణాల్లో త్రాగునీరు, టెంట్లు, షామియానాలు, సరిపడినన్ని కుర్చీలు, సౌండ్ సిస్టమ్, వేదిక తదితర ఏర్పాట్లు సమర్ధవంతంగా చేపట్టాలని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ మినీ స్టేడియంను

# కలెక్టర్, ఎస్పీలతో పాటు ఏర్పాట్లను పరిశీలించిన శ్రీహరి రావు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 13.(నినాదం):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 16న శుక్రవారం నిర్మల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంలో ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీహరి రావు మంగళవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి నిర్మల్ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గం జన సమీకరణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు.

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం

**నిర్మల్ ప్రతినిధి, (లక్ష్మణచాంద) జనవరి 13.(నినాదం):** లక్ష్మణచాంద మండలంలోని పీచర గ్రామంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ఉత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రధాన వక్త తెలంగాణ ప్రాంత గ్రామ వికాస్ సహ సంయోజక్ శ్రీ వేంపల్లి ప్రతాప్ సంక్రాంతి ఉత్సవం ఉద్దేశించి మాట్లాడుతూ సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణము. మకర సంక్రమణము నుండి ఉత్తరాయణ పుణ్యకాలము ప్రారంభము అవుతుందని చెప్పారు. భోగి మంటలలో మనం కాల్చాల్సింది పనికిరాని వస్తువులు కాదు, పనికిరాని ఆలోచనలు, అలవాట్లు, లక్షణాలు అని చెప్పారు అంతే కాకుండా నువ్వులు బెల్లం స్నేహానికి మాధుర్యానికి ఐక్యతకు చిహ్నం అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రాజేశ్వర్, ఖండ కార్యవాహ ఆకారపు చిన్నయ్య, ఖండ శారీరక్ ప్రముఖ్ ముఖేష్, అబ్బ భూమేష్, స్వయం సేవకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బుధవారం, తెలంగాణ
14 జనవరి 2026
# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## క్రీడాకారునికి ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం



**కోదాడ,జనవరి 13(నినాదం):** ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ,ఎస్ పి అర్ టీ యూ యూనివర్సిటీ నుండి క్రికెట్ కు సెలెక్ట్ అయినా మునగాల గ్రామానికి చెందిన జక్కుల వినోద్ ను గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. అనంతరం వినోద్ కు నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ఖానాపురంలో గృహజ్యోతి ఫ్రీ కరెంట్ పత్రాల పంపిణీ



**కోదాడ,జనవరి13(నినాదం):** ఖానాపురం గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి కింద అర్హులైన లబ్ధిదారులకు ఫ్రీ కరెంట్ బాండ్లను సర్పంచ్ కంటు లాజర్ చేతుల మీదగా మంగళవారం అందజేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... పేద మధ్యతరగతి కుటుంబాలకు గృహ జ్యోతి పథకం ఎంతో ఉపయుక్తమని తెలిపారు. గ్రామంలో ప్రభుత్వం నుండి అందే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గింజుపల్లి జగన్, వార్డు మెంబర్ శీలం శ్రావణి నాగేంద్రబాబు, గ్రామస్తులు వెంకట్ నారాయణ ఉన్నారు.

## ఉద్యోగుల జేఏసీ చైర్మన్‌ను కలిసిన జీపీఓల సంఘం...



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** రెవిన్యూ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి, జిపిఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గరికే ఉపేందర్ రావు లను జిల్లా జీపీఓల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం హైదరాబాద్‌లోని అశోక హోటల్ లో జరిగిన రాష్ట్ర సంఘం కార్యవర్గ సమావేశానికి జిల్లా నుండి జిపిఓల సంఘం అధ్యక్షుడు వందల జితేందర్ ప్రధాన కార్యదర్శి ఇనుగాల కృష్ణమూర్తి రాష్ట్ర కార్యదర్శి బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. ఈ సమావేశంలో ఉద్యోగుల జేఏసీ ఛైర్మెన్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ ప్రతి జిల్లాలో డివిజన్ స్థాయిలో మండల స్థాయిలో జిపిఓల కార్యవర్గాన్ని ఎన్నుకొని తద్వారా రెవెన్యూ శాఖ బలోపేతానికి కృషి చేస్తూ సమర్థవంతంగా ప్రజలకు రెవెన్యూ సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. వీరి వెంట ఘన్పూర్ మండల జీపీఓల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే క్రమశిక్షణ గల సమాజం

### ఎంపీడీవో హరి సింగ్ నాయక్



**కోదాడ,జనవరి 13(నినాదం):** గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సీఎం కప్ 2026 వేడుకలు అనంతగిరిలో ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ విద్యార్థులు క్రీడాకారుల సందడితో కొలహలంగా మారింది. ఈనెల 17 నుంచి జరిగే ఈ క్రీడల్లో మండలంలోని యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రాణించాలని ఎంపీడీవో హరి సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. యువత తమ ప్రతిభను నిరూపించుకునే చక్కని అవకాశం అని ఎస్సై నవీన్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర పుల్లారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## రైతులు యురియా కోసం ఆందోళన చెందవద్దు

### ఏవో అందే సతీష్



**కోదాడ,జనవరి13(నినాదం):** పిఎసిఎస్ ఎరువుల దుకాణాలలో యాసంగి సీజన్ కు సరిపడా యూరియా నిల్వలో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని మండల ఏవో అందే సతీష్ తెలిపారు. మండల వ్యాప్తంగా 20126 ఎకరాల సాగు అంచనా ఉందన్నారు. మొత్తం సుమారు.. 2126 వేల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు.... మొదటి రెండవ డోస్ కోసం 899. 1మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు అందించినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీశైల బ్రహ్మోత్సవాలు

**ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైల మల్లికార్జున స్వామి క్షేత్రంలో సంక్రాంతి ఉత్సవాలు ప్రారంభం అయినాయి. దట్టమైన నల్లమల అడవుల్లో, కృష్ణానది ఒడ్డున.. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకేచోట వెలసిన భూలోకకైలాసమే శ్రీశైలం. ఇక్కడ పరమేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున లింగం రూపంలో కొలువైతే, పార్వతీదేవి అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన భ్రమరాంబికా దేవిగా దర్శనమిస్తోంది. భూలోక కైలాసంగా గుర్తింపు పొందిన శ్రీక్షేత్రంలో ఏడాదికి రెండుసార్లు బ్రహ్మోత్సవాలను... మొదటి ఉత్సవాలను సంక్రాంతి సమయంలో... రెండోసారి మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రి సమయంలో నిర్వహిస్తారు. సంక్రాంతి బ్రహ్మోత్సవాలను పంచాహ్నిక దీక్షలతో 7 రోజుల పాటు జరిగే ఈ బ్రహ్మోత్సవాలు 12న ప్రాంభమై, 18 తో ముగుస్తాయి.**



తెలుగు నేలపై కొలువైన దివ్యక్షేత్రం శ్రీశైలం. జ్యోతిర్లింగం, శక్తి పీఠం ఒకే గిరి శృంగం మీద వెలసిన పరమ పవిత్ర స్థలంగా భాసిల్లుతున్న క్షేత్రం. పన్నెండు జ్యోతిర్లింగాలలో రెండవది, శ్రీభ్రమరాంబా దేవికి నెలవైన శక్తిపీఠం. శైవక్షేత్రాల్లో తలమానికం. మల్లికార్జున మహాలింగ చక్రవర్తి కొలువై ఉండి, సకల లోకారాధ్యంగా, త్రైలోక్య పూజితంగా విరాజిల్లు తున్నది. సంకల్ప, పూజా సందర్భాలలో శ్రీశైలానికి ఏ దిగ్భాగంలో ఉన్నామో భగవంతునికి తెలియ చేసుకునే సాంప్రదాయాన్ని బట్టి క్షేత్ర ప్రాధాన్యత స్పష్టం అవుతున్నది. పురాణాల్లో వర్ణితమైనఎనిమిది శృంగాలతో, నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలతో, చంద్ర, సూర్య కుండాది పుష్కరిణులతో, లతలు, వృక్ష సంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు కలిగి శ్రీశైల మల్లన్న దేవుని సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ వేదఘోషను ప్రతిధ్వనింప చేస్తూ, పాతాళగంగ నామాంకిత అయిన కృష్ణవేణీ నది ఈ ప్రదేశంలో ఉత్తర వాహినిగా ప్రవహిస్తున్నది. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసా ల్లోనూ శ్రీశైల వైభవం వర్ణించ బడింది. కృతయుగంలో హిరణ్య కశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడు. పురాణాల ప్రకారం సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు భక్తితో స్థాపించిన సద్యోజాత లింగం, పంచపాండవ లింగాలు పూజార్హత కలిగి అలరారు తున్నాయి. సంస్కృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథల్లో ఈ క్షేత్రాన్ని గురించిన వర్ణనలున్నాయి. పలు భాషల కవులు క్షేత్ర ప్రాధాన్యతను అభివర్ణించారు. స్కాంద పురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆది శంకరులు కొంత కాలం ఇక్కడ తపస్సు చేసి, శివానంద లహరిని రచించి, మల్లి కార్జునుడికి సమర్పించి, భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే నృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరిస్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు గురుచరిత్ర చెబుతోంది. నృసింహ సరస్వతి స్వామి ఇప్పటికీ కదళీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తాత్రేయ భక్తులు విశ్వసిస్తారు. శ్రీశైల క్షేత్రాన్ని దర్శించి ఇక్కడి మఠాలలో ఉన్న సాధకులు, యోగుల వసతి కోసం క్రీస్తుపూర్వం నుంచి అనేక రాజవంశాలు ఎన్నో దానాలను గావించి నట్లు శిలాశాసనాలు, చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఇక్ష్వాకులు, శాతవాహనులు, విష్ణుకుండినులు, పల్లవులు, రాష్ట్ర కూటులు, చాళుక్యులు, కాకతీయులు, రెడ్డిరాజులు, విజయనగర సామ్రాజ్యాధీశులు, భ్రమరాంబికా సమేతులైన మల్లికార్జునుణ్ణి దర్శించి భక్తుల సౌకర్యాలకు ఎన్నో ఏర్పాట్లు, అశేష వస్తుసంపదలు సమర్పించారు.

శ్రీశైలంలో పంచ మఠాలు ప్రాచీన మైనవి. మొదటిదైన





ఘంటామఠం – శ్రీశైల ఆలయానికి వాయువ్య దిశగా ఉంది. శివ సాధకుడైన ఘంటాకర్ణ సిద్దేశ్వరుడు తన శిష్యులతో కలిసి దీనిని ఏర్పాటు చేశారు. రెండోదైన విభూతి మఠం, శ్రీకృష్ణ దేవరాయల కాలపు వీరశైవుడైన శాంతి మల్లయ్య అనే వ్యక్తి పేరు మీదుగా ఏర్పడినట్లు పరిశోధనలు వివరిస్తున్నాయి. మూడోదైన రుద్రాక్ష మఠాన్ని మల్లి శంకరస్వామి అనే భక్తుడు నిర్మించాడని తెలుస్తోంది. ఇక్కడికి వచ్చే భక్తులకు అతడు రుద్రాక్షలను పంచిపెడు తుండేవాడని స్థానికులు చెబుతుంటారు. నాలుగోదైన సారంగ మఠాన్ని సారంగేశ్వరముని నిర్మించాడని చరిత్ర చెబుతోంది. దీనికి సంబంధించిన లిఖిత ఆధారంగా క్రీ.శ.1585 నాటి శాసనం మఠంలో లభ్యమైంది. అయిదోదైన నంది మఠంలో నందికేశ్వరుడు అనే యోగి సుదీర్ఘకాలం జీవించాడు. ఇది ఘంటా మఠానికి వైపు ఉండేది. ఇవే కాకుండా శ్రీశైలంలో పలు మఠాలు ఉండేవి. వాటిలో వీరశైవ సిద్ధాంత భిక్షావృత్తి మఠం ప్రసిద్ధమైంది. క్రీ.శ. 1518లో దీనిని సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్యలు ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. దీనికి చాలాకాలం ముందే 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠాన్ని క్రీ.శ. 1178-1216 మధ్య కాలంలో ఏర్పాటు చేసినట్టుగా చరిత్ర చెబుతోంది. వటసిద్ధి మఠం, చంద్రమఠం, కమరీ మఠం అనే మఠాలు భక్తులకు అన్నవసతి ఏర్పాటు చేసినట్టుగా తెలుస్తోంది. ఇంకా అనేక మఠాలు పదహారో శతాబ్దికి పూర్వం నుంచే ఇక్కడ ఉన్నాయి. ఇంతటి ప్రాధాన్యత సంతరించుకున్న శ్రీశైల క్షేత్రంలో శ్రీశైల మహాక్షేత్రంలో మకర సంక్రమణ పుణ్యకాలాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం యాగశాల ప్రవేశంతో సంక్రాంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అయినాయి. పంచాహ్నికదీక్షతో ఏడురోజులపాటు నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలు ఈ నెల 18న ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని, ప్రధాన వీధులను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అలాగే బ్రహ్మోత్సవాలకు భక్తులకు స్వాగతం పలుకుతూ శ్రీశైలం ముఖద్వారం నుంచి శ్రీశైలం వరకు రహదారి మార్గంలో స్వాగతతోరణాలు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాలలో రెండవ రోజు నుంచి స్వామి, అమ్మవార్లకు వాహన సేవలు నిర్వహిస్తారు. భృంగివాహనసేవ, రావణ వాహనసేవ, నంది వాహనసేవ, స్వామి, అమ్మవార్లకు బ్రహ్మోత్సవ కల్యాణం, కైలాస వాహనసేవ, యాగ పూర్ణాహుతి, కలశోద్వాసన, త్రిశూల స్నానం, సదస్యం, నాగవల్లి, ధ్వజావరోణ కార్యక్రమాలు, 18వ తేదీన జరిగే పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా ఈ నెల 12నుంచి 18వరకు ఆర్జిత, ప్రత్యక్ష, పరోక్షసేవలైన రుద్రహోమం, చండీహోమం, మృత్యుంజయహోమం, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణం, స్వామి, అమ్మవార్ల కల్యాణం, ఏకాంతసేవలను నిలిపి వేశారు. దేవస్థానం ఈవో శ్రీనివాస రావు ఆధ్వర్యంలో, భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సంక్రాంతి ఉత్సవాలు జనవరి 12న ఉదయం స్వామివారి యాగశాల ప్రవేశంతో ప్రారంభం కానున్నాయి. 13వ తేదీ నుంచి మల్లన్న స్వామి, భ్రమరాంబ అమ్మవార్లకు వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. భక్తులకు కనువిందు చేసేలా ప్రతిరోజూ ప్రత్యేక అలంకరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. మకర సంక్రాంతి పర్వదినమైన 15వ తేదీన స్వామి, అమ్మవార్లకు బ్రహ్మోత్సవ కళ్యాణం నిర్వహిస్తారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చెంచు గిరిజన భక్తులకు దేవస్థానం ప్రత్యేక ఆహ్వానం అందించింది. చెంచు సంప్రదాయాలను గౌరవిస్తూ, వారి సమక్షంలో కళ్యాణం జరగడం శ్రీశైల క్షేత్రంలో ప్రత్యేక ఘట్టంగా నిలవనుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వహించే రుద్ర హోమం, చండీ హోమం, మృత్యుంజయ హోమం, గణపతి హోమం, చండీ--రుద్ర పారాయణం వంటి యాగాలు జనవరి 12 నుంచి 18 వరకు నిరంతరంగా జరుగుతాయి. అయితే, ఉత్సవాల కారణంగా ఈ కాలంలో ఉదయాస్తమాన సేవ, ప్రాతఃకాల సేవ, ప్రదోషకాల సేవ, ఏకాంత సేవలు, స్వామి--అమ్మవారి కళ్యాణం, ఇతర ఆర్జిత సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. అలాగే, 12 నుంచి 18 వరకు రుద్ర, చండి, మృత్యుంజయ, గణపతి హోమాల కోసం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఓటు బ్యాంకులుగా ప్రవాస భారతీయులు...

## ఆచరణకు నోచుకోలేని ప్రభుత్వాల హామీలు




ఒకనాడు ఉన్నత విద్య అనంతరం మోహన్ దాస్ కరమ్ చాంద్ గాంధీ దక్షిణా ఆఫ్రికా వెళ్లి న్యాయ వాద వృత్తి చెప్పట్టేలా చేసింది. 1893 లో దక్షిణాఫ్రికాకు వెళ్ళిన మహాత్మా గాంధీ, దేశం బానిస రాజుల చేతిలో మగ్గి పోతుంది అనే వాస్తవాన్ని గ్రహించి, 9 జనవరి 1915 న దక్షిణాఫ్రికా నుంచి భారత దేశానికి జాతిపిత మహాత్మాగాంధీ తిరిగి వచ్చిన దినం సందర్భంగా, మహాత్ముడు ప్రవాసీ నాయకుడే అనే భావనతో, ప్రవాస భారతీయుల దినోత్సవము జరుపుకొన బడుతున్నది. భారతదేశ అభివృద్ధికి విదేశీ భారతీయ వర్గాల సహకారాన్ని గుర్తించడానికి భారతదేశపు రిపబ్లిక్ ద్వారా జనవరి 9 న ఏటా జరిగే వేడుక రోజు. ఎల్.ఎమ్. సింగ్వి నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ జనవరి 2002 లో ఈ దినోత్సవాన్ని సిఫారసు చేసింది. 2003 నుండి ప్రతి సంవత్సరం జనవరి 9 న ప్రవాస భారతీయుల దినోత్సవాన్ని జరుపు తున్నారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సమాఖ్య, భారత పరిశ్రమల సమాఖ్య మరియు నార్త్ ఈస్టర్న్ రీజియన్ యొక్క అభివృద్ధి మంత్రిత్వ శాఖ చేత స్పాన్సర్ చేయబడింది. దేశం యావత్తు ప్రవాసీ భారతీయ దివస్ పేరిట ఎన్నో కార్యక్రమంలో నిర్వహిస్తూ వస్తున్నది భారత ప్రభుత్వం. వివిధ దేశాల్లో భారత సంతతి వారు అందరూ కలిసి దాదాపు 3కోట్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. మాతృ దేశ అభివృద్ధికి ఎందరో దేశాభిమానంతో విశేష కృషి చేస్తున్నారు. నేడు భారత జాతి ప్రగతిలో ప్రవాస భారతీయుల భాగస్వామ్యం చిరస్మరణీయం. ప్రవాస భారతీయుల దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రశంసనీయమైన కృషి చేసిన ప్రవాస భారతీయులకు భారతదేశ వృద్ధిలో ప్రవాసి భారతీయుల పాత్రను అభినందించడానికి, వారిలో అసాధారణమైన యోగ్యత కలిగిన వ్యక్తులకు, భారత రాష్ట్రపతి ప్రతిష్టాత్మక ప్రవాసీ భారతీయ సమ్మాన్ పురస్కా రాలను ప్రతి సంవత్సరం అందజేస్తారు. మానవ జాతి పరిణామ క్రమంలో వలస ఒక ముఖ్యమైన మార్గం, విశ్వ వ్యాపితంగా నా భారతావని అనే స్వామి వివేకానందుల మాటలను నిజం చేస్తూ భారతీయ మూలాలు లేని మనుషులు లేరు. ఈ దేశంలో అని ప్రపంచ దేశాల్లో ఒక్క దేశాన్ని కూడా చూపించ లేము. భారతీయుల మేధాశక్తి ఒక దశలో వలస పోయింది అనకుండ మేధో వలస అనే పరిస్థితి వచ్చింది. చదువు మేధా సంపత్తి వైట్ కాలర్ ఉద్యో గాల పేరిట యూరోప్ వైపు వల సలు జరిగితే, అపార కండర బలం ఉండి శ్రామికులుగా గల్ఫ్ దేశాలకు నిరక్షరాసులైన కార్మిక వర్గం విస్తృత స్థాయిలో వలసలు జరిగాయి. వలసల ప్రక్రియ భారత జాతి వికాసానికి గణనీయమైన బాటలు పరిచింది. వ్యక్తి గత అభివృద్ధితో పాటు దేశాభివృద్ధి శరవేగంగా జరగడం ప్రారంభ మైంది. 90వ దశకంలో వచ్చిన ఆర్థిక సరళీకరణ, ప్రపంచీ కరణ విధానాలు కూడా కొంత అభివృధికి దోహద పడ్డాయి. ఈ వలసలకు అభివృద్ధికి గల ప్రముఖమైన సంబంధాన్ని కాదనలేము, విస్మరించ లేము.

కానీ ఈ ప్రవాసీ భారతీయ దివస్ బడా పారిశ్రామిక వేత్తల పెట్టుబడిని ఆహ్వానించే ఒక సంపన్నుల కార్య స్థలంగా రూపు దిద్దు కొన్నదే కానీ, శ్రమ జీవులను ఒక్క తాటికి తీసుకొచ్చి శ్రమైక జీవన సౌందర్యాన్ని ఒక వేదికపై ఆవిష్కరించ లేక పోయింది. ఈ వలసలను విస్తృత కోణంలో అర్థం చేసుకో గలిగితే ప్రతి ఒక్కరి ప్రయోజనాలు నెరవేరుతాయి, సమిష్టి ప్రయోజనాలు మెరుగు పడుతాయి. ఒక వైపు ప్రపంచం ఒక కుగ్రామం అయినా నేడు సంపన్న పాశ్చాత్య దేశాల భారతీయుల సేవలు ఇంకా అవసరమైన దేశాలు స్థిర నివాసం ఏర్పరుచు కొనుట కోసం ఎన్నో రాయితీ ప్రయోజనాలు వలస మార్గాలను సులభతరం చేశాయి. అనేక దేశాలలో ప్రవాస భారతీ యులు అక్కడి దేశపు చట్ట సభల్లో ప్రముఖమైన స్థానాల్ని కైవసం చేసు కుంటున్నారు.

మరో వైపు ఈ గల్ఫ్ దేశాలకు పెద్ద సంఖ్యలో మన దేశం నుండి కార్మికుల వలసలు 1970 నుండి మొదలై, నేటికీ కొనసాగు తున్నాయి. వీరి ఆర్జన మొత్తం ఈ దేశానికి పంపుతున్న... ఆర్థిక సైనికులైన గల్ఫ్ వలస కార్మికుల వలస జీవితాల్లో గణనీయమైన మార్పు రావాల్సి ఉంది. కార్మికులుగా వలస వెళ్లిన వీరు తిరిగి కుటుంబాన్ని కలవాలి అంటే అది ఒక గొప్ప విజయమే, ఇట్టి కార్మికులు గల్ఫ్ నుండి 48 డిగ్రీల పై ఉండే అధిక ఉష్ణోగ్రతలో తమ రక్తాన్ని చెమట చుక్కలుగా, ఆపై విదేశీ మారకంగా మార్చి పంపుతున్న క్రమంలో, విదేశీ మారకంతో క్రూడాయిల్, పెట్రోల్ వంటివి కొనడానికి ఉపయోగ పడుతున్నాయి. కార్మికుడిగా వెళ్లి ఎన్నో వ్యాపారాల్లో ఉన్నత స్థాయి అందుకున్న మన భారతీయ గల్ఫ్ ప్రవాసీలు, ప్రవాసీ భారతీయ దివస్ లో ప్రవాసీ సమ్మాన్ అవార్డు అందుకోలేక పోతున్న అంశమే బాధాకరం. టాక్స్ ల రూపంలో అందుకుంటున్న ప్రభుత్వాలు, వారి దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి విధాన పరమైన నిర్ణయాలు తీసుకున్న దాఖలాలే లేక పోగా... వారిని ఓటు బ్యాంక్ గా మార్చు కుంటూ, ఆచరణకు నోచులేని హామీలతో కాలం వెళ్లదీవడం అత్యంత శోచనీయం. గల్ఫ్ వలస కార్మికులకు కనీస ప్రాతినిధ్యం లేని, ప్రవాసీ భారతీయ దివస్ ను "మజ్దూర్ ప్రవాసీ భారతీయ దివసు గా మార్చాలని దశాబ్దానికి పైగా ప్రవాసుల సంక్షేమ వేదిక అధ్యక్షులు మంద భీం రెడ్డి నిరంతరం కార్మికుల హక్కులకోసం అవిశ్రాంతంగా పోరాడుతూనే ఉన్నారు. కార్మికుల జీవిత భీమా, ఆరోగ్య సంరక్షణ, మృత ధన సహాయం, పునరావాసం పునరేకీకరణ, నైపుణ్యంతో తిరిగి వచ్చిన కార్మికులకు తోడ్పాటు, ప్రధానంగా గల్ఫ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, అప్పుడే ప్రవాసీ ల కృషికి గుర్తింపు ఇచ్చి నట్లు అవుతుందని ప్రవాసీ లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికి పండ్ల అభిప్రాయ పడు తున్నారు.

*– రామ కిష్టయ్య సంగన భట్ల*
*సీనియర్, ఇండిపెండెంట్, జర్నలిస్ట్, కాలమిస్ట్*
*9440595494*

## రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

### ఎస్సై పవన్ కుమార్



**మహదేవపూర్ జనవరి 13, (నినాదం):** రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని సూరారం లో రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ,హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ చేసే వ్యక్తికి లైసెన్స్ తో పాటు వాహనాల పేపర్లు సరిగ్గా ఉండాలని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమాణాలు తప్పవని ప్రతి వ్యక్తి ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఎస్సై సాయి శశాంక్, గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం కప్-2వ ఎడిషన్‌తో రాష్ట్రంలో క్రీడా సంస్కృతి విస్తరణే లక్ష్యం



**కోదాడ జనవరి13(నినాదం):** కోదాడలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహణ రాష్ట్రంలో క్రీడా సంస్కృతిని విస్తరించి, ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడమే సీఎం కప్-2వ ఎడిషన్ ప్రధాన లక్ష్యమని ఎంపిడిఓ ఇషాక్, డీఎల్పీఓ పార్థసారథిలు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుంచి గ్రామ స్థాయి నుంచి ప్రారంభం కానున్న సీఎం కప్ క్రీడల సందర్భంగా, ఈ నెల 8 నుంచి 17 వరకు నిర్వహించనున్న టార్చ్ ర్యాలీలలో భాగంగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల యువతకు క్రీడా అవకాశాలు కల్పించడం, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవనశైలిని ప్రోత్సహించడం, టీమ్ స్పిరిట్, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించి యువతను ప్రొఫెషనల్ క్రీడలకు సిద్ధం చేయడం సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. క్రీడాకారులు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో జరిగే పోటీల్లో రాణించి తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథలయ చైర్మన్ రామారావు, ఎంఈఓ సలీం షరీఫ్, జాతీయ క్రీడాకారుడు కళ్యాణ్, నరసింహారావు, బాగ్దాద్, ఎంపీఈఓ రాంబాబు, పీడీ చారి, క్లస్టర్ ఇంచార్జ్ సునీల్, చంప్లా, మఠంపల్లి పీడీ వెంకటేశ్వర్లు, బడుగుల సైదులు, మాతంగి కళ్యాణ్, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

బుధవారం, తెలంగాణ
14 జనవరి 2026
నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## ఘనంగా అయ్యప్ప స్వాముల ఇరుముడి



**మల్హర్, జనవరి 13 (నినాదం):** మండలంలోని మల్లారం గ్రామాల్లోని దేవాలయాల్లో అయ్యప్పస్వామి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మల్లారం లో శ్రీ భక్త ఆంజనేయ స్వామి ఆలయంలో ఏడుగురు, అయ్యప్ప భక్తుల ఇరుముడి కార్యక్రమం జరిగింది. ఇందులో భజన భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఊరు వెళ్తున్నారా.. అయితే పోలీసులకు సమాచారం ఇవ్వండి

### సంక్రాంతికి ఊరెళ్లే వారికి కాగజ్‌నగర్ పోలీసుల సూచనలు




**కాగజ్‌నగర్ జనవరి 13(నినాదం):** సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో ప్రజలు తమ స్వగ్రామాలకు వెళ్లే సమయంలోఇళ్లలో దొంగతనాలు జరగకుండా అప్రమత్తంగాఉండాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసులు సూచించారు జిల్లా ఎస్పీ నితిక పంత్ ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ పట్టణంలో ఆటో ద్వారా అనౌన్స్మెంట్ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని కాగజ్‌నగర్ డీఎస్పీ వాహిదుద్దీన్ పర్యవేక్షించారు పండుగ సమయంలో ఎక్కువమంది ప్రజలు తమ సొంత గ్రామాలకు వెళుతూ ఉంటారు దొంగతనాలు జరుగుతాయని క్రమంలో పోలీసులు పలు సూచనలు చేశారు

– దీర్ఘకాలిక సెలవులపై ఊరికి వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ముందస్తుగా సమాచారం అందించాలి

– విలువైన వస్తువుల భద్రత ఇంట్లో నగదు బంగారం ఉంచకుండా బ్యాంక్ లాకర్లను వినియోగించుకోవలి ఇళ్లకు నాణ్యమైన తాళాలు వేయడంతో పాటు సాధ్యమైనంత వరకు సీసీ కెమెరాల నిఘా ఉండేలా చూసుకోవాలి మీరు ఊరికి వెళ్తున్న విషయాన్ని నమ్మకమైన పొరుగువారికి లేదా బంధువులకు తెలియజేయాలి కాలనీల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పోలీసులకు సహకరించి, ఎటువంటి అపశ్రుతులు చోటుచేసుకోకుండా సంక్రాంతి పండుగను సంతోషంగా జరుపుకోవాలని డీఎస్పీ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్ ఎస్ఐలు సుధాకర్, లక్ష్మణ్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**మహదేవపూర్ జనవరి 13, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడి చేశారు. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని గడి హనుమాన్ నగర్ లో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం మేరకు తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతూ పోలీసులను చూసి పారిపోతుండగా 7గురు వ్యక్తులను పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద నుండి 8370 రూపాయలు మరియు పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. చేతిపంపునకు మరమ్మతులు

## సర్పంచ్ చొరవతో నీటి సమస్యకు పరిష్కారం



**నల్లబెల్లి, జనవరి 13 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నందిగామ గ్రామంలో కటాక్షపూర్ చెరువు సమీపంలో ఉన్న బోరింగు చెడిపోయి కొంతకాలంగా నిరుపయోగంగా ఉండటంతో గ్రామ ప్రజలు నీటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామ సర్పంచ్ భూక్య భాస్కర్ వెంటనే స్పందించి బోరింగుకు మరమ్మతులు చేయించారు. బోరింగు,పనిచేయకపోవడంతో పరిసర ప్రాంత ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడగా, సర్పంచ్ చొరవతో సంబంధిత సిబ్బందిని రంగంలోకి దించి రిపేరు పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం బోరింగు పూర్తిస్థాయిలో పనిచేస్తుండటంతో ప్రజలకు ఊరట లభించింది. సర్పంచ్ ప్రజా సమస్యలపై స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు. నీటి సమస్య పరిష్కారంతో గ్రామ ప్రజలు సర్పంచ్ భూక్య భాస్కర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఖిలవనపర్తిలో విద్యుత్ శాఖ ప్రజాబాట




**ధర్మారం జనవరి 13( నినాదం):** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు మండలంలోని ఖిలా వనపర్తి గ్రామంలో సమస్యలపై గ్రామంలోని వాడవాడలలో తిరిగి సమస్యలను విద్యుత్ శాఖ అధికారులు సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. అవసరం ఉన్న చోట పోల్స్ కానీ, వైరు గాని అమర్చే చోటు ను గుర్తించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోతే కనకయ్య తో పాటు ఉప సర్పంచ్ మోతే కావ్య వెంకటస్వామి వార్డు సభ్యులు చాగంటి కుమార్ తాళ్లపల్లి భాస్కర్ జంగిలి ఘట్ట స్వామి, ఎ .ఈ మహిపాల్ రెడ్డి, గురువయ్య వారి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్రాంతితో జీవితాలలో 'సంక్రమణం'

### తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి వేడుకలు



**నర్సంపేట, (నినాదం):** మొదటి రోజు భోగి, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవ రోజు కనుమ. కొన్ని ప్రాంతాలలో నాలగవ రోజు ముక్కనుమగా జరుపుకుంటారు. ఈ మూడు రోజులలో మొదటి రోజు బోగిమంటలతో, రెండవ రోజు పొంగలి, పిండివంటలతో, పితృ దేవతల, దేవుళ్ళ పూజలతో, మూడవ రోజు గో పూజలతో అలాగే మాంసప్రియులకు మంచి కూరలతో, మూడురోజుల పండుగ ఎంతో ఆనందంగా కొనసాగుతుంది.

**సంక్రమణం..**

సంక్రాంతి పండుగ అనేది, సంక్రమణము అంటే మారడం అని అర్థం. సూర్యుడు "మేషాది ద్వాదశ రాశుల " నుంచి క్రమ క్రమంగా "పూర్వరాశి నుంచి ఉత్తర రాశి" లోకి చేరడాన్ని సంక్రాంతి గా జరుపు కుంటారు. ఇలా ఏడాది పొడవునా 12 సంక్రాంతులు ఉంటాయి. వీటిలో ప్రముఖంగా అంతా 'మకర సంక్రాంతికి' చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఇది ఏడాదిలో జనవరి నెలలో వస్తుంది. జనవరి 14,15 తేదీల్లో సూర్యుడు ఉత్తరాయణ పథంలో అడుగు పెట్టడం జరుగుతుంది. ఇలా జరిగే ఈ రోజు మంచి రోజుగా అన్ని పుణ్య కార్యాలకు వేదికగా పురాణాలలో చెప్పడం జరిగింది. సంక్రాంతి పండుగ అనగానే అందరికీ గుర్తుకు వచ్చేది, అందులో పిల్లలకి బాగా నచ్చే గాలిపటాలు ఎగురేసే పండుగగా, ఎంతో ఆనందాన్ని కోలాహలం కలిగించే ఈ పండుగ అంటే ఎంతో ఆసక్తి ఉంటుంది. కొత్త ఏడాదిలో కి అడుగుపెట్టిన సందర్భంలో తెలుగువారికి ముందుగా వచ్చే పండుగ కావడం విశేషం. ముఖ్యంగా ఈ పండుగ ఎక్కువగా తెలంగాణలో , ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు అధిక సంఖ్యలో జరుపుకుంటారు. ముచ్చటగా మూడు రోజులు జరిగే ఈ పండుగ కి భోగి, మకర సంక్రాంతి,కనుమ అని.... మరికొన్ని చోట్ల నాలుగు రోజు ను కూడా (ముక్కను) అనే పేరుతో జరుపుకుంటారు. సంక్రాంతి అంటే కొత్త వెలుగులు. ఈ పండుగను పూర్వం మన పెద్దలు దాదాపు 33 రోజలపాటు ఘనంగా జరుపుకునేవారు.. కానీ మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రస్తుతం ఈ పండుగను 3 రోజులపాటు మాత్రమే నిర్వహించుకుంటున్నారు. అయితే భగీరథుడు గంగను భూలోకానికి తీసుకువచ్చి.. సాగరులకు శాప విమోచనం చేయించింది ఈ రోజే అని శాస్త్రాలు చెబుతున్నాయి. ఇక సంక్రాంతికి నెల రోజుల ముందు నుండే పండుగ వాతావరణం కనిపిస్తుంది. మకర సంక్రమణం అంటే పాత పోయి కొత్తదనానికి స్వాగతం పలికే రోజు అని అర్థం. ఈ పర్వదినాలలో విష్ణు మూర్తిని ఆరాధిస్తాం.

**సంక్రాంతి రోజు ఏం చేయాలి..**

సంక్రాంతి పండుగకు పంట కోతలు అయిపోయి ధాన్యం ఇంటికి వస్తుంది. దీంతో పొలాల్లో ఉండే కీటకాలు ఇంట్లోకి రాకుండా వాకిళ్ళలో కళ్లాపి చల్లుతారు. ఆ తర్వాత ముగ్గులు వేసి అందులో రకరకాల రంగులు నింపి.. వాటి మధ్యలో ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను పెడతారు. ఇక శ్రీమన్నారాయణుడి ప్రత్యక్షరూపం సూర్యభగవానుడు. సంక్రాంతి పర్వదినం రోజున ఉదయాన్నే లేచి తలస్నానం చేసి కొత్త దుస్తులను ధరించి.. సూర్యభగవానుడిని ఆరాధించాలి. ఆ తర్వాత ఆదిత్యహృదయం, సూర్యాష్టకం పారాయణం చేయాలి. ఇక ఇంట్లో ఉండే పెద్దవాళ్ళ ఆశీర్వాదం తీసుకోవాలి. ఈ రోజు సూర్యుడు సంక్రమణ జరిగే సమయంలో సత్యనారాయణ వ్రతం, సూర్యనారాయణ స్వామి వ్రతం చేస్తే పుణ్యం వస్తుందని చెబుతుంటారు. అలాగే ఉదయం 7.30 నుంచి 9 గంటల సమయంలో ఈ వ్రతాలను చేయడం వలన అన్ని శుభాలు కలిగి.. భక్తుల కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.

**ఆరోజున చేయాల్సిన ధానాలు..**

సంక్రాంతి రోజున మన పూర్వీకులను పూజించడం ఆనవాయితీ. ఈరోజున సూర్యుడు సంక్రమణ సమయంలో పితృదేవతలకు తర్పణాలు, దేవతలు, పితృదేవతలకు దానాలు చేయాలి. సంక్రాంతి పర్వదినంనాడు భూదానం, సువర్ణదానం, వెండిదానం, అన్నదానం, పుస్తకదానం, బియ్యం, పప్పు, ఉప్పు, గుమ్మడికాయ వంటి నిత్యావసర వస్తువులను దానం చేస్తే మంచి ఫలితాలు కలుగుతాయి. అలాగే ఆరోజున పితృదేవతలకు ఆరాధించడం వలన కుటుంబానికి మంచి జరుగుతుంది. సంవత్సరంలో ప్రతి రవి సంక్రమణానికి పితృదేవతలకు తర్పణాలు చేయలేని వారు మకర సంక్రాంతి రోజున నల్ల నువ్వులతో పితృదేవతలకు తర్పణాలిస్తే సంవత్సరంలో వచ్చే అన్ని సంక్రాంతులకు ఇచ్చినట్టేనని మన పూర్వీకులు చెబుతుంటారు. అలాగే ఈ పండుగ రోజున గడపకు పసుపు పెట్టి.. కుంకుమ పెట్టడం, వాకిట్లో ముగ్గులు వేసి.. వాటిలో ఆవు పేడ గొబ్బెమ్మలు పెట్టడం.. ఇంట్లో పిండివంటలు, పరమాన్నం చేసి శ్రీమన్నారాయణుడిని ఆరాధించడం వలన అన్ని శుభాలు జరుగుతాయని శాస్త్రాలు చెబుతున్నాయి.

**రైతుకు పెద్ద పండుగ :**

ఈ పండుగ కి ఉన్న ప్రాముఖ్యత విషయానికి వస్తే అధికంగా పల్లెటూరి వాసులు ఎంతో ఆసక్తి గా ఈ పండుగని జరుపుకుంటారు. ముఖ్యంగా రైతులకి పంట చేతికి వచ్చిన సందర్భంగా ఆనందంతో ఈ పండుగని జరుపుకుంటారు. ఈ పండుగ రోజున ఇంటికి 'కొత్త,పాత అల్లుల్లను' ఇంటికి ఆహ్వానించి వారికి అన్ని విధాలుగా మర్యాద పూర్వకంగా గౌరవిస్తారు.

**ఇంటి ముంగిళ్ళల్లో ముగ్గులు :**

ఇంటి ముందు వాకిళ్ళలో రంగవల్లులు, గొబ్బెమ్మలు వంటి వాటితో అలంకరిస్తారు. ఇలా ఇంటిలోకి లక్ష్మి దేవిని ఆహ్వానిస్తారు. ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో కోడి పందాలు, ఎడ్ల పందాలకు పెట్టింది పేరు ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా అక్కడ జరిగే పందాలకు అందరి చూపు వాటి పైనే ఉంటుంది. ఇలాగే ప్రతి ఊర్లో ఈ సందర్భంగా నెలకొనే సందడి అంతా ఇంతా కాదు..... డూ డూ బసవన్నలు, వోగ్గు, జాణపద కళాకారులు, బుడబుక్కల వాళ్లు, హరినాథ్ లు ఇలా ప్రతి ఒక్కరూ ఊర్లలో చేసే కోలాహలం చాలా గొప్పగా ఉంటుంది.

**సంక్రాంతి వంటకాలు:**

ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో కూడా నోరూరించే పిండి వంటకాలు పేర్లు వింటేనే ఒకలా ఉంటే, ఇంకా వాటిని చూస్తే ఇంకా, వేరే చెప్పాలా. ఇలా ఒకటా రెండా వాటి పేర్లు ముఖ్యంగా అరిసెలు, చక్కినాల్, బొబ్బట్లు, జంతికలు, పాలతాలుకలు, సేమియా, గారెలు, పులిహోర, పరమాన్నం ఇలా అనేక రకాల తీపి, పిండి వంటకాలు చేస్తారు.

# నేడే మకర సంక్రమణం

### • పుణ్యకాలం మధ్యాహ్నం, 3:13 నుండి 5:45 వరకు



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 12 (నినాదం) :** తెలుగు వారు ఆచరించే పండుగలలో సంక్రాంతి పండుగ చాలా ప్రత్యేకమైనది.

"సంక్రాంతి" లేదా "సంక్రమణం" అంటే చేరుట అని అర్థం. జయసింహ కల్పద్రుమం అనే గ్రంథంలో "సంక్రాంతి" పండుగ ను నిర్వచిస్తూ "తత్ర మేషాదిషు ద్వాదశ రాశి క్రమణేషు సంచరతః సూర్యస్య పూర్వస్మాద్రాశే ఉత్తరః రాశౌ సంక్రమణ ప్రవేశః సంక్రాంతిః" అని చెప్పారు – మేషం నుండి మొదలైన 12 రాశులలో సంచరించే సూర్యుడు ముందున్న రాశి నుండి తరువాతి రాశిలోనికి ప్రవేశించడమే సంక్రాంతి సూర్యుని గమనంలో నాలుగు ఘట్టాలు ముఖ్యమైనవి అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని "సంక్రాంతి పండుగ"గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. దానాదులు. ఉత్తరాయణ పుణ్యకాలమైన సంక్రాంతి రోజున చేయు ఏ దానమైన శ్రేష్టమైనదని పురాణాల్లో శాస్త్ర గ్రంథలలో చెప్పబడింది. ఈరోజు ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలయినవి దానం చేస్తారు. ఇవి కాక పుణ్య కాలమందు చేయు గోదానం వలన స్వర్గ వాసం కలుగునని ప్రజలు విశ్వసిస్తారు. ఈ సంక్రాంతి పండుగలో గొబ్బెమ్మలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉన్నాయి.

స్త్రీలు ముగ్గులు పెడుతుంటే ఇంటి ఆడపిల్లలు ఆవు పేడతో చేసి పెట్టే గొబ్బెమ్మలు పెడతారు. కృష్ణుని భక్తురాళ్ళైన గోపికలకు ఇవి సంకేతం. ఈ ముద్దల తలమీద కనుపించే రంగుల పూలరేకులు, పసుపు కుంకుమలు ఆ గోపికలందరూ భర్తలు జీవించియున్న పుణ్య స్త్రీలకు సంకేతం. ఆ గోపికా స్త్రీల రూపాలకు సంకేతమే గొబ్బెమ్మలు. మధ్య ఉండే పెద్ద గొబ్బెమ్మ గోదాదేవికి సంకేతం గా అమ్మవారి స్వరూపం గా భావించి పూజిస్తారు. సంక్రాంతి రోజులలో వీటి చుట్టూ తిరుగుతూ పాటలు పడుతూ నృత్యం చేసే బాలికలంతా కృష్ణ భక్తి తమకూ కలగాలని ప్రార్థిస్తుంటారు. దీనిని సందే గొబ్బెమ్మ అంటారు. గొబ్బెమ్మలు పొద్దున పూట ముగ్గులో ఉంచి, దానిపై గుమ్మడి పూలుతో అలంకారం చేస్తే చాలా అందంగా ఉంటుంది. ఈ పండుగ సమయంలో పితృదేవతలకు తిల తర్పణం చేయడం సంప్రదాయం.

సంవత్సరంలో మిగిలిన రోజులలో నల్ల నువ్వులు వాడరు. కాని సంక్రాంతి పర్వదినాన మాత్రం నల్లనువ్వులతో మరణించిన పితృదేవతలందరికీ తర్పణములివ్వడం ఆచారం . దీన్నే పెద్దలకు పెట్టుకోవడం అంటుంటారు. సంక్రాంతి పర్వదినాలలో వారి వారి ఆచార సంప్రదాయాలను అనుసరించి ఈ కార్యక్రమము చేస్తుంటారు. ఈ రోజు బూడిద గుమ్మడికాయ దానము చేయడం మట్టితో ఒక బొమ్మను తయారు చేసి పెడతారు . సంక్రాంతి పురుషుడు తన వాహనాన్ని అధిరోహించి ప్రతి సంవత్సరం వేరు వేరు వాహనాల పై వస్తాడు. ఏ వాహనాన్ని ఎక్కితే ఆ వాహనానికి ఆ సంవత్సరం ఎక్కువ నష్టము అని ఒక నమ్మకం . మేళ తాళాలను చేసి, సంక్రాంతి మూడు రోజుల్లో పూజలు చేస్తారు. నాల్గవ నాడు ఈ బొమ్మలను నిమజ్జనం చేస్తారు. ధర్మపురికి చెందిన ప్రముఖ జ్యోతిశ పండితులు బ్రహ్మశ్రీ కెరిడె చంద్రశేఖర శర్మ శాస్త్రసమ్మతమైన సంక్రాంతి పండుగ గురించి నినాదం పాఠకులకు తెలియజేశారు.

## అలరించిన ముగ్గుల పోటీలు



**వెల్గటూర్,జనవరి13(నినాదం):** వెల్గటూర్ ఉమ్మడి మండలంలోని కొత్తపేట గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి పలు రకాల చర్యలతో ప్రజలతో మమేకం అవుతూ.. గ్రామ అభివృద్ధికి పాటు పడుతున్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ ఆడపడుచులను ప్రోత్సహిస్తూ గ్రామంలో ముగ్గుల పోటీలను నిర్వహించి స్వంత ఖర్చులతో బహుమతులను అందజేశారు. ఈ పోటీలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సతీమణి కాంతా కుమారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు.మొత్తంగా 33 మంది పోటీలలో పాల్గొనగా.. మొదటి బహుమతి పొందిన నాయుని పద్మ కు 9 గ్రాముల వెండి,రెండవ బహుమతి గంగాధరి జయశ్రీ 6 గ్రాముల వెండి ని అందజేశారు.అలాగే పోటీలలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ గణతంత్ర దినోత్సవ రోజున ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్టు సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో గ్రామీణ క్రికెట్ పోటీలు



### • నాగరాజు పల్లె, మామిండ్ల వీరయ్య పల్లెల్లో యువత క్రీడా స్ఫూర్తి



**నల్లబెల్లి, జనవరి13(నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నాగరాజు పల్లె, మామిండ్ల వీరయ్య పల్లె గ్రామపంచాయతీల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు ఐక్యత,స్నేహభావాలను పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ క్రికెట్ పోటీల్లో ఇరు గ్రామాలకు చెందిన యువకులు ఆరు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉత్కంఠభరితంగా సాగిన మ్యాచ్‌లలో యువకులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటారు. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగరాజు పల్లె సర్పంచ్ ఎరుకల లలితా రఘు, మామిండ్ల వీరయ్య పల్లె సర్పంచ్ ఏడాకుల సరోజన సంపత్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఆటగాళ్లను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మద్ది మేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉందని, దానిని వెలికి తీయడానికి ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, విష్ణు, ఉపసర్పంచ్‌లు బైరి శోభన అశోక్, కదురు నాగరాజు, బైరి వెంకటేశ్వర్లు, రమేష్, చెంచు కుమారస్వామి, గోనె రాజిరెడ్డి, నల్లగొండ సుధాకర్, అడ్డగట్ట శివ కోటి, అనుముల శంకర్, మేడిద కరుణాకర్, ఎరుకల రవీందర్, ఊరటి సాయిరాజ్, రాజు, మామిళ్ల రాజేందర్, పబ్బు నరేష్, అనుముల రాజకుమార్, కదురు నరేష్, వల్లే రమేశ్, ముసుకు రాజు, రఘుపతి, మేడిద నాగరాజు, ఏడాకుల ప్రభాకర్, ప్రమోద్, వినోద్, వల్లే నరసయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ క్రికెట్ పోటీలకు ఇరు గ్రామాలకు చెందిన యువకులు అధిక సంఖ్యలో హాజరై సందడిగా విజయవంతం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఈ క్రీడా పోటీలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి.

## గోకలక్ష్మి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమం

### నర్సంపేటలో అవసరార్థులకు దుప్పట్లు పంపిణీ



**నల్లబెల్లి, జనవరి 13 (నినాదం):** వరంగల్ జిల్లా నర్సంపేట కీర్తిశేషులు గోక లక్ష్మి జ్ఞాపకార్థం నర్సంపేట పట్టణంలో అవసరార్థులకు దుప్పట్లు పంపిణీ చేసే సేవా కార్యక్రమాన్ని,ఓరుగల్లు––వరంగల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. లయన్స్ క్లబ్ 320ఎఫ్ జిల్లా అధ్యక్షులు లయన్ గోక నాగేశ్వరరావు, లయన్ గోక నీరజ ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.ఈ సందర్భంగా లయన్ గోక నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు, అవసరార్థులను గుర్తించి సహాయం చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యమని తెలిపారు. గోక లక్ష్మి గారి సేవాభావాన్ని స్మరిస్తూ ఆమె జ్ఞాపకార్థంగా ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడంగర్వకారణమని అన్నారు. అవసరార్థులను ప్రత్యక్షంగా గుర్తించి వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ద్వారా మానవీయ విలువలను పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు,ఈ రోజు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపక పితామహుడు మెల్విన్ జోన్స్ జన్మదిన వేడుకలు కూడా జరగడంతో ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. మెల్విన్ జోన్స్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని లయన్ గోక నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోక రామస్వామి, గోక చంద్రయ్య లయన్స్ క్లబ్ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దుప్పట్లు అందుకున్న అవసరార్థులు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
14 జనవరి
2026

# బొల్లారం ఆర్‌యుబి విస్తీర్ణకు పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ, ఎమ్మెల్యే




**అల్వాల్, జనవరి 13 (నినాదం) :** అల్వాల్ సర్కిల్ బొల్లారం ఆర్ యు బి విస్తీర్ణ పనులకు ఎంపీ ఈటెల రాజేందర్. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు సమన్వయం పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. మల్కాజ్గిరి నియోజకవర్గం రైల్వే లైన్ల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. వాటి పరిష్కారానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 6.6 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు.ఈ కార్యక్రమంలో రైల్వే ఉన్నతాధికారులు డీజీఎం సంతోష్ కుమార్ వర్మ, సి పి ఆర్ ఓ శ్రీధర్, డీజీఎం (జనరల్) ఉదయ్ నాథ్, ఎస్ ఆర్ డీజీఎం అనిరుద్ పామర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,మల్కాజ్గిరి నియోజకవర్గాన్ని రైల్వే చక్రబంధం నుండి విముక్తి చేయాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ శంకుస్థాపన ఒక శుభపరిణామమని పేర్కొన్నారు. రైల్వే ఆర్ యు బి ప్రాజెక్టుల సాధన కోసంరైల్వేఉన్నతాధికారులను పలుమార్లు కలిసి వినతిపత్రాలు సమర్పించి, అధికారులతో సమన్వయం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన ఎన్‌ఓసీలు తీసుకువచ్చి టెండర్ ప్రక్రియ పూర్తి చేయించామని తెలిపారు. నేడు పనులు ప్రారంభించడమే ఇందుకు నిదర్శనమన్నారు.రాబోయే మూడేళ్లలో అన్ని రైల్వే ప్రాజెక్టులను పూర్తి చేసి, లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ట్రాఫిక్ సమస్యలను పూర్తిగా తొలగిస్తామని చెప్పారు. త్వరలోనే వాజ్‌పేయి నగర్, గౌతమ్ నగర్ ఆర్ యు బి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతి ప్రాజెక్టులోనూ ఇండ్లు, ఇతర ప్రాపర్టీలకు నష్టం కలగకుండా సరైన అలైన్మెంట్లతో పనులు చేపడతామని, దీనికి రైల్వే అధికారులు పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు.రైల్వే శాఖ సహకారంతో భూదేవి నగర్‌లో ప్రజలకు ఇబ్బంది లేకుండా రైల్వే గేట్ ఏర్పాటు, ఆర్.కె. నగర్ రైల్వే స్టేషన్‌కు పేరు ఖరారు, కొత్తబస్తీ వద్ద రైల్వే అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ మంజూరు వంటి అనేక అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని వివరించారు.గౌతమ్ నగర్ ఆర్ యు బి వద్ద సుమారు రూ.10 కోట్లతో విద్యుత్, జలమండలి పనులు మరియు నష్టపరిహారం చెల్లించేలా అధికారులతో మాట్లాడి ముందుకు తీసుకెళ్లినట్లు చెప్పారు. ఆర్.కె. పురం ఆర్ యు బి సుమారు రూ.210 కోట్లతో రీఅలైన్మెంట్ చేయాలని ముఖ్యమంత్రినీ కలిసి ప్రతిపాదించామని, పల్లవి విల్లా అపార్ట్మెంట్‌కు నష్టం లేకుండా, ఆర్మీ డిఫెన్స్ ల్యాండ్‌లో నివసిస్తున్న పేద ప్రజలకు 16 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఏవో సి అదనపు రోడ్ల నిర్మాణం కోసం జిహెచ్‌ఎంసి అధికారులతో చర్చలు జరిపామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.గౌతమ్ నగర్ డివిజన్‌లో రూ.15 కోట్లతో 5 ఎం ఎల్ డి వాటర్ రిజర్వాయర్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు.రైల్వే అధికారులు ప్రోటోకాల్ పాటిస్తూ తెలంగాణ ప్రైడ్‌ను గౌరవించాలని, ఇనాగ్రేషన్ బ్యాక్‌డ్రాప్‌లో గౌరవ ప్రధానమంత్రి గారి ఫోటోతో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారి ఫోటో ఉంచాలని, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్లకు తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు.శ్రీ ఈటల రాజేందర్ తనకు తండ్రి సమానులని, వారిని ఎల్లప్పుడూ గౌరవిస్తానని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని, మల్కాజ్గిరి అభివృద్ధే లక్ష్యంగా అందరం కలిసి ముందుకు సాగుదాం అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీమతి శాంతి శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, బీఆర్ఎస్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జీకే హనుమంత్ రావు, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, నెమురి శ్రీధర్ గౌడ్, లక్ష్మణ్, శోభన్ బాబు, శ్రీనివాసులు, వంశీ ముదిరాజ్, హేమంత్ పటేల్, జె.కె. సాయి కృష్ణ గౌడ్, శివ గౌడ్, సంపత్ యాదవ్, అలాగే శోభా రాణి, ఉష శ్రీ, సులోచన, హరిత, సరిత తదితర నాయకులు, బిజెపి నాయకులు మాణిక్ రెడ్డి, మల్లికార్జున గౌడ్, గోపి, మూవీ సుజాత, కర్ణ శ్రీ , మహిపాల్ రెడ్డి, కార్యకర్తలు, మహిళలు, యువకులు మరియు స్థానిక కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి సప్తవర్ణ శోభితంగా శ్రీ పుష్పయాగం



**అల్వాల్, జనవరి 13 ( నినాదం) :** ,శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి వివిధ రకాల పూలతో సప్తవర్ణ శోభితంగా శ్రీవారి పుష్పయాగం. ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్ లోని దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో గత డిసెంబర్ 16 నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ధనుర్మాసోత్సవములలో భాగంగా సోమవారం శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారిని ఆలయంలోని వేదికపై ఉంచి సంపంగి, జాజి, చామంతి, మల్లేలు, కనకాంబరాలు, గన్నేరు, పొగడ, గులాబీలు, తామెరలు, కలువ, మొగలి, నిత్యమల్లి, మనోరంజితం, పారిజాతం వివిధ రకాల సుగంధభరితమైన పూలతో సప్తవర్ణ శోభితంగా, అత్యంత వైభవంగా పుష్పాభిషేకం నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు, అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు. రంగు రంగుల పుష్పాల మధ్య స్వామి అమ్మవార్ల వైభవం చూసి తరించిపోయామని, ఇలాంటి వైభవం ఈ ఆలయంలో తప్ప ఏ ఆలయంలో కూడా చూడలేదని భక్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారికి నిర్వహించే ఒక వైభవమైన ఉత్సవం శ్రీ పుష్పయాగం. దీనిని ప్రకృతి వైపరీత్యాల నుండి భూమిని రక్షించడానికి, లోకకల్యాణాన్ని కాంక్షించి, వేంకటేశ్వర స్వామి, శ్రీదేవి, భూదేవిలకు అష్టోత్తర శత పుష్పాలతో, వివిధ రకాల పూలతో పుష్పాభిషేకం నిర్వహించామని అన్నారు. అనంతరం స్వామివారి వివిధ రకాల అద్భుతాలంకరణలో ఒక భక్తుడు రూపొందించిన క్యాలెండర్ ను ఆలయ అధికారులు, అర్చకులతో కలిసి ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించి, దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బక్రిచెప్యాలలో ఘనంగా ముగ్గుల పోటీలు




**సిద్దిపేట(నినాదం):** సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల గ్రామంలో గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద మహిళలు సంక్రాంతి పండగను ప్రతిబింబించేలా రంగురంగుల ముగ్గులు వేశారు. దశమి ఆసుపత్రి నిర్వహకుడు శ్రీకాంత్ సౌజన్యంతో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు మొదటి, ద్వితీయ, తృతీయ నగదు బహుమతి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ శ్రీవాణి, గ్రామ సర్పంచ్ జక్కుల శ్రీలతశ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్యాంసుందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ నరేష్, వార్డు మెంబర్లు శ్రీనాథ్, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# వీరభద్ర స్వామికి లక్ష బిల్వార్చన



**భీమదేవరపల్లి, జనవరి 13 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ప్రసిద్ధ కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి లక్ష బిల్వార్చన, మహాలింగార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఏకాదశి మంగళవారంతో కలిసి రావడంతో ఈ ప్రత్యేక పూజలకు మరింత విశేష ప్రాధాన్యం ఏర్పడింది. ఉదయం నుంచే ఆలయంలో వేదమంత్రోచ్చారణల నడుమ బ్రాహ్మణులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి బిల్వపత్రాలతో లక్షార్చన చేయగా, అనంతరం మహాలింగార్చనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం భక్తుల సందడితో కిటకిటలాడింది. పరిసర గ్రామాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి దర్శనం చేసుకొని పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రాబోయే రోజుల్లో కూడా వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

**ఆరు కోట్లు,600 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ**

**ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**




**మిర్యాలగూడ జనవరి 13 (నినాదం) :** మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజా సంక్షేమానికి చిత్తశుద్ధితో పని చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు మంగళవారం మిర్యాలగూడలోని ఎస్వీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా 600 మంది లబ్ధిదారులకు ఆరు కోట్ల విలువగల చెక్కులను అందించడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నడం ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నారన్నా రు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అందిస్తానన్నారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, తహసీల్దార్ జవహర్లాల్ కాంగ్రెస్ నాయకులు నూక వేణుగోపాల్ రెడ్డి, పొదిలి శీను, ధీరావత్ రవితేజ, గాలం వెంకన్న, రవీందర్ తదితరులు ఉన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీలో రూ.15 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**సెంట్రల్ లైటింగ్**
**ప్రారంభించిన మంత్రి పొంగులేటి**
**అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు**
**పేదోడి కల నెరవేర్చేది కాంగ్రెస్ తోనే సాధ్యం**
**అభివృద్ధి పై విమర్శలు చేయడం సిగ్గుచేటు**
**బిఆర్ఎస్ నేతలపై పొంగులేటి ఫైర్**





**దమ్మపేట, జనవరి 13(నినాదం):** అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్దే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ తో కలిసి మంగళవారం శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందన్నారు. పట్టణాలు, గ్రామాలు అన్న తేడా లేకుండా అన్ని ప్రాంతాలకు సమానంగా నిధులు కేటాయిస్తూ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో చేపట్టనున్న అభివృద్ధి పనుల ద్వారా అంతర్గత రహదారుల విస్తరణ, సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తాగునీటి సరఫరా మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం, పార్కుల అభివృద్ధి వంటి పలు కీలక పనులు చేపడతామని మంత్రి వివరించారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు మరింత సౌకర్యవంతమైన జీవనం లభిస్తుందని పేర్కొన్నారు.

**సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన మంత్రి పొంగులేటి..**

దమ్మపేట మెయిన్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ఎంపి రామ సహాయం రఘురామ్ రెడ్డి, ఎమ్మెల్యే తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 70 శాతం స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పలపరిచిన అభ్యర్థులకే ప్రజల పట్టం కట్టారని ఆయన గుర్తు చేశారు. ఈ మేరకు గెలుపొందిన సర్పంచ్ వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలిపారు.

**అశ్వారావుపేట అభివృద్ధికి కృషి.. ఎంపీ రామ సహాయం..**

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ, కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమ న్వయంతోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. అశ్వారావుపేట ప్రాంతానికి అవసరమైన అదనపు నిధులు, అభివృద్ధి పథకాలు తీసుకురావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే అభివృద్ధి పనులే ప్రభుత్వ విజయానికి కొలమానం అని అన్నారు.

**దశలు వారీగా ప్రజలకు**
**ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం.. ఎమ్మెల్యేజారె**

అశ్వారావుపేట నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో ఎన్నడూ లేనంతగా నిధులు మంజూరు చేయించామని తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తామని చెప్పారు. అధికార పార్టీ సర్పంచ్‌లకు ఘన సన్మానం ఈ సందర్భంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన అధికార పార్టీ సర్పంచ్‌లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి, ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుని గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆటలు మానసిక ఒత్తిడిని తగ్గించి, ఏకాగ్రతను పెంచుతాయి

**బీజేపీ నాయకులు సామ విఠల్ రెడ్డి**



**చేవెళ్ల జనవరి 13 (నినాదం):** ఆటలు మానసిక ఒత్తిడిని తగ్గించి నూతన ఉత్సాహాన్ని ఏకాగ్రతను పెంచుతాయని బిజెపి బిజెపి నాయకులు విట్టల్ రెడ్డి అన్నారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామంలో గత రెండు రోజులుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.గత రెండురోజులుగా జరిగిన టోర్నమెంట్ మంగళవారం తుది దశకు చేరుకుంది. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు బహుమానం ప్రధానం చేయడానికి, ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సామ విట్టల్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమానం ప్రధానం చేశారు.ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ యువతకు ఆటలు పాటలు ఎంత ఉత్సాహాన్ని నింపుతాయని అదేవిధంగా శారీరకమైన దృఢత్వం మానసిక శక్తి వస్తాయని అన్నారు.ఆటలు శారీరక దృఢత్వం పెంచి, బరువును అదుపులో ఉంచి, గుండె, ఎముకలు, కండరాల ఆరోగ్యానికి మేలు చేస్తాయని మానసికంగా ఒత్తిడి తగ్గించి, ఏకాగ్రతను, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంచి, సామాజిక బంధాలను మెరుగుపరుస్తాయని అన్నారు. ఆటలు చురుకుదనాన్ని పెంచి, రోగ నిరోధక శక్తిని అందిస్తాయి, వినోదంతో పాటు సంపూర్ణ వికాసానికి దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాజాప నాయకులు అత్తిలి అనంతరెడ్డి వైభవ్ రెడ్డి రాందాస్ సత్యనారాయణ మాణిక్య రెడ్డి రంగారెడ్డి వీర శ్రీనివాస్ కరికే సత్యనారాయణ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురిలో అరైవ్ అలైవ్ కార్యక్రమం ప్రారంభం




**ధర్మపురి ప్రతినిధిజనవరి 13 ( నినాదం):** రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ధర్మపురి మండలం నక్కల పేట గ్రామంలో మంగళవారం ప్రారంభించినట్లు ధర్మపురి సీఐ రామ నర్సింహారెడ్డి , ధర్మపురి ఎస్సైలు జి. మహేష్, ఏం.రవీందర్ కుమార్ తెలిపారు.ధర్మపురి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నక్కల పేట గ్రామ సర్పంచ్ ,ఉప సర్పంచ్ తో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రామ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలు రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా హెల్మెట్లు మరియు సీట్ బెల్ట్ లు ధరించాలని, తాగి వాహనాలను నడపడం మితిమీరిన వేగం, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ వంటి పనులు చేయకూడదని వివరించారు. రోడ్డు భద్రత నియమాలు నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని వారితోపాటు వారి కుటుంబ సభ్యుల ప్రాణాలకు భద్రత కల్పించవచ్చని అవగాహన కల్పించారు. అందరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ తమ వంతు బాధ్యతగా “అరైవ్ అలైమ లక్ష్యాలను సాధించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వ్యాపారులు పాల్గొన్నారు.

# బోరు రిపేరుతో దొరవారి వాడ ప్రజలకు ఊరట..

**రుద్రగూడెంలో తీరిన ఐదు నెలల తాగునీటి సమస్య**



**నల్లబెల్లి, జనవరి 13 (నినాదం):**వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామం దొరవారి వాడలో గత ఐదు నెలలుగా తాగునీటి సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు సర్పంచ్ చొరవతో ఎట్టకేలకు ఊరట లభించింది. బోరు పనిచేయకపోవడంతో ఈ వాడ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఈ సమస్యను గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టారు. తొలుత మల్టీపర్పస్ వర్కర్లతో రెండు రోజుల పాటు బోరు రిపేర్ చేయించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. అనంతరం జెసిబి సహాయంతో బోరును పూర్తిగా బయటకు తీసివేసి అవసరమైన మరమ్మతులు చేపట్టించారు.రిపేర్ పనులు పూర్తయ్యాక బోరును తిరిగి ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం సమృద్ధిగా నీరు వస్తుండటంతో దొరవారి వాడ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌కు, సంబంధిత అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ తెలిపారు.

# అఖిల భారత కళా ప్రదర్శనలో సిద్దిపేట కళాకారుడు సామలేటి మహేష్ ప్రతిభకు గుర్తింపు

**సిద్దిపేట, జనవరి 13, (నినాదం) :** హైదరాబాద్ ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే 85వ అఖిల భారత వార్షిక కళా ప్రదర్శన -- 2026 ఈ నెల 12వ తేదీన హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా ప్రారంభమైంది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖ చిత్రకారులు తమ కళాఖండాలను ఈ ప్రదర్శనలో ఉంచగా, సిద్దిపేటకు చెందిన సామలేటి మహేష్ తీసిన పల్లె జీవన సౌందర్యాన్ని ప్రతిబింబించే చిత్రం ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. ఈ ప్రదర్శనను తెలంగాణ స్టేట్ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, హైదరాబాద్ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షుడు రమణారెడ్డి, జే. వెంకటేశ్వర్లు, ప్రముఖ ఆర్టిస్ట్ కంది నరసింహులు, రాజేందర్, అనంతయ్య, సత్య గన్నోజు, మధు తదితరులు సందర్శించి చిత్రాలను తిలకించారు. ఈ సందర్భంగా సామలేటి మహేష్ తీసిన పల్లె చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, పలువురు ప్రముఖ చిత్రకారులు ఆయన ఫోటోగ్రఫీ ప్రతిభను ప్రశంసించారు. ఈ కళా ప్రదర్శన ఈ నెల చివరి వరకు కొనసాగనుండగా, కళాభిమానులు పెద్ద సంఖ్యలో సందర్శించాలని నిర్వాహకులు తెలిపారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం
14 జనవరి
2026

# బీఆర్ఎస్ పాలనలో ఖజానా ఖాళీ.. అభివృద్ధి శూన్యం

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షం**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్**



**ధర్మపురి ప్రతినిధిజనవరి 13 (నినాదం) :** బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి పేరుతో ఖజానా ఖాళీ అయిందని అభివృద్ధి మాత్రం శూన్యం అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు.ధర్మపురి పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గత ప్రభుత్వ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు.

**ఖాళీ ఖజానాతో పాలన స్వీకరణ..**

పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, అయినప్పటికీ ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల్లో ఎలాంటి ఆటంకం కలగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తోందని నేతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ధర్మపురి పట్టణంలో ౹ఖఖీ×ణజ కింద సుమారు రూ.15 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టామని తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం మరో రూ.15 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. అలాగే డిగ్రీ కళాశాల మంజూరు చేయడంతో పాటు అమృత్ పథకం కింద తాగునీటి సౌకర్యాల కోసం కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆదరణ కోల్పోయిన నైట్ కాలేజీని తిరిగి ప్రారంభించామని, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాటు ఆర్థిక క్రమశిక్షణ లేకుండా పాలన సాగించిందని విమర్శించారు. ధర్మపురిని రెవెన్యూ డివిజన్‌గా మార్చడం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, బస్ డిపో ఏర్పాటు వంటి అంశాలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యంగానే ఉందన్నారు 2009 నుంచి 2023 వరకు ఎమ్మెల్యేగా, విప్‌గా, మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ధర్మపురి అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయలేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రెండేళ్లు కూడా పూర్తికాని పాలనపై విమర్శలు చేయడం అనుచితమన్నారు.

**తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు..**

క్యాంపు కార్యాలయం ముందు రోడ్డు పూర్తయిందంటూ బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వాస్తవ పరిస్థితిని వచ్చి చూసే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు.

**నాణ్యతలేని నిర్మాణాలు చేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు.**

గతంలో నిర్మించిన రోడ్లు ఒక్క లేయర్‌తో నాణ్యత లేకుండా వేయడం వల్ల పూర్తిగా దెబ్బతిన్నాయని, శ్మశానవాటికలను తప్పు ప్రదేశాల్లో నిర్మించడంతో వరదలకు కూలిపోయాయని విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిని కాంగ్రెస్ హయాంలోనే నిర్మించారని గుర్తు చేశారు జంక్షన్ల పేరుతో చేపట్టిన పనుల వల్ల రోడ్డు ప్రమాదాలు పెరిగాయని తెలిపారు. దమ్మన్నపేట నుంచి దొంతపూర్ వరకు రోడ్డు మంజూరు పత్రాలకే పరిమితమైందని, ఆచరణలోకి రాలేదని ఆరోపించారు. తాగునీటి పైప్‌లైన్ మరమ్మతుల విషయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వయంగా స్పందించి అధికారులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. గతంలో జవీ=ఖీ, ౫ాజ, కళ్యాణ లక్ష్మి పథకాల కోసం లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం ధర్మపురి క్యాంపు కార్యాలయంలోనే అప్లికేషన్లు స్వీకరించి పారదర్శకంగా, లంచాలు లేకుండా లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెల్గుల రాజు , నాగారం సర్పంచ్ చిలుముల లక్ష్మణ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ జన్మదిన వేడుకలు




**మహేశ్వరం జనవరి 13 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తన స్వగృహంలో జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్. రవి నాయక్, రంగారెడ్డి జిల్లా ఏఐబిఎస్ ఎస్ అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ జనరల్ సెక్రెటరీ, మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ కార్యకర్తలు అభిమానులు సభ్యులు యువకులు పెద్దలు నాయకులతో కలిసి ఆయనకు నూతన సంవత్సరం, సంక్రాంతి, ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకే అంద జేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. అయనాతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అందరి మధ్య జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. పెద్దలకు అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఏఐబి ఎస్ఎస్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితు లు బంధువులు స్థానిక నాయకులు అభిమానులు నాయకులు చిన్నలు పెద్దలు పాల్గొన్నారు

# పండుగలకు వెళ్లే వారు పోలీసులకు సమాచారం ఇవ్వండి

**ఎస్సై ప్రవీణ్ కుమార్**




**ధర్మారం జనవరి 10 (నినాదం) :** సంక్రాంతి పండుగలకు వెళ్లేవారు అలాగే సమ్మక్క సారలమ్మ జాతరలకు వెళ్లేవారు మండలంలోని అన్ని గ్రామ లలో ప్రజలు పోలీసులకు అలాగే మీ మీ పోలీసు విలేజి అధికారులకు సమాచారం తప్పనిసరిగా ఇవ్వాలని ఈరోజు ఈ విషయంపై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్ఐ తెలిపాడు.

**డిజిపి ఆదేశాలతో..**

ఈరోజు కటికనపల్లి గ్రామంలో అరైవ్ ,ఆ లైవ్, అనే కార్యక్రమం ఎస్సై ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతి ఒక్క వాహనదారుడు హెల్మెట్ విధిగా ధరించాలని అలాగే కారు లేదా వేరే వాహనం నడిపేవారు సీటు పెట్టుకొని డ్రైవ్ చేయాలని సెల్‌ఫోన్ మాట్లాడుతూ గాని డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదని ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై వాహనదారులకు సూచించారు.

## రాష్ట్ర ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్**



**మహేశ్వరం, జనవరి 13 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదు చౌహాన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ దేశాలలో భోగి, సంక్రాంతి, కనుమను ఆనందంగా నిర్వహించుకోవాలని, ఇంటింటా కొత్త కాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సూర్యుని కొత్త ప్రయాణం కొత్త మార్పునకు నాంది పలకాలన్నారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి వెలుగులు విరజిమ్మాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు స్థానికులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**రోడ్డు భద్రత నియమాలపైన**

# గ్రామస్తులకు అవగాహన

**ఎస్ఐ సైదా రాఫూఫ్**



**గుండాల, జనవరి 13 (నినాదం):** మంగళవారం గుండాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై సైదా రాఫూఫ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు నిర్లక్ష్యం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలేనని తెలిపారు. రోడ్డు మీద ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమ ప్రాణ భద్రతతో పాటు తమ కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ప్రత్యేకంగా రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.త్రాగి వాహనాలు నడపరాదు. ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ చేయరాదు.రోడ్డుపై ప్రయాణించే సమయంలో మీ భద్రత మీ చేతుల్లోనే ఉంటుంది. ట్రాఫిక్ నియమాలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యం అని అన్నారు.విద్యార్థులు,యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబ సభ్యులకు, మిత్రులకు కూడా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, వాహనదారులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధికి, తలారి యాదయ్య ఆర్థిక సహాయం

**చేవెళ్ళ జనవరి 13(నినాదం):** చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయం అభివృద్ధి కోసం చేవెళ్ల మండల బిఆర్ఎస్ నాయకుడు తలారి యాదయ్య తన వంతు రూ.20,000 ఆర్థిక సాయం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోచమ్మ తల్లి చల్లని ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ నర్సింలు మాజీ డైరెక్టర్ కృష్ణ, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, హరికృష్ణ నాయకులు న్యాయవాది రామకృష్ణ, నాయకులు దేవాలయ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# తెలంగాణ రాష్ట్రానికి సంస్కృతి ప్రతిపత్రిక

**కాటేదాన్ లో బిఆర్ఎస్ పార్టీ**

**ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు**

**ముగ్గులకు సంస్కృతి సంప్రదాయాల్లో**

**ఎంతో విశిష్టత : పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**



**మహేశ్వరం జనవరి 13 (నినాదం) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, నియోజకవర్గం పరిధిలో మైలార్దేవపల్లి డివిజన్ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని మైలార్దేవపల్లి డివిజన్ పార్టీ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి . పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరయ్యారు. ముగ్గుల పోటీలు సందర్భంగా మన సంప్రదాయాలను గౌరవిస్తూ, మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి.. ముగ్గల పోటీలో పాల్గొన్న అందరికి కార్తీక్ రెడ్డి గారు బహుమతులు అందించడం జరిగింది..అత్యుత్తమ ముగ్గులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలకు భోగి సంక్రాంతి కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరిజిల్లాలని ఆ దేవుని కటాక్షం ప్రజలపై ఉండాలని,ఆనందంగా పండగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధముగా సంక్రాంతి పర్వదినం సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం పట్ల వెంకటేష్ ను అభినందించారు. బహుమతులు గెలుచుకున్న విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు,.. మరియు మహిళా సోదరీమణులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి డి. రమేష్ ముదిరాజ్, నోముల రాము యాదవ్ అక్కెమ్ రఘు యాదవ్ బండ రాజేష్ యాదవ్,. కే. లక్ష్మీ . సరిత,. భూదేవి రెడ్డి సుగుణమ్మ , శ్రీమతి. లక్ష్మి ప్రసన్న . పుష్ప , శ్రీమతి. లలిత మైసిరెడ్డి గంజి రాజుగారు, సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి . ఎర్లపల్లి ప్రవీణ్ . మహేందర్ ముదిరాజ్ . కొంపల్లి జగదీష్ , నరేష్ యాదవ్, అశోక్ . నానీ, మధు చారి . కృష్ణ ముదిరాజ్ నాయకులు కార్యకర్తలు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ యాదవ్‌కు లక్ష్మారెడ్డి పరామర్శ



**మొహబత్ నగర్‌లో కాంగ్రెస్**

**కార్యకర్త ఇంట్లో కేఎల్ఆర్**

**మహేశ్వరం జనవరి13 (నినాదం) :** పార్టీ కోసం నిరంతరం శ్రమించే యువ నాయకుడు, దివ్యాంగుడు శివ యాదవ్ ను పరామర్శించారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి నేనున్నానని భరోసా కల్పించి పరామర్శించారు. ఇటీవల మూడు చక్రాల బండి స్లిప్ కావటంతో మణికట్టు వద్ద గాయమైనది. కాంగ్రెస్ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న కిచ్చెన్న శివ యాదవ్ నివాసానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో శివ యాదవ్ బాగా కష్టపడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ కితాబు ఇచ్చారు. త్వరగా కోలుకో వాలని... మళ్లీ పార్టీకి తనదైన సేవ చేయాలని యాదవ్ ను లక్ష్మారెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు యువకులు అభిమానులు స్నేహితులు బంధువులు మిత్రులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు వినిపించే గొంతుక నినాదం దినపత్రిక

**యువ నాయకుడు**

**డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి.**

**నూతన క్యాలెండర్‌ను**

**ఆవిష్కరించిన బిజెపి నాయకులు..**



**చేవెళ్ల జనవరి 13 (నినాదం):** ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి వినిపించే గొంతుక (నినాదం దినపత్రిక) అని, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మల్ గారి వైభవ్ రెడ్డి అన్నారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో నినాదం దినపత్రిక 2026 సంవత్సర నూతన క్యాలెండర్ ను భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మల్గారి వైభవ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో పత్రికల పాత్ర చాలా కీలకం, అవి ప్రజల గొంతుకగా ప్రభుత్వాలు, అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్తాయని,అన్నారు. ప్రభుత్వా నికి- ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తాయి, ప్రజా చైతన్యానికి తోడ్పడతాయని ప్రజాస్వామ్య విలువలను కాపాడుతాయి, సామాన్యుల అస్త్రంగా మారి సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయని సూచించారు.

**సమస్యల వెలికితీత..**

రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి సమస్యలను నిరంతరం ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాయి. ప్రభుత్వానికి, ప్రజ లకు మధ్య వారధి: ప్రజల సమస్యలను ప్రభుత్వానికి, ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరవేసే ముఖ్యమైన మాధ్యమం. ప్రజలకు అవగాహన కల్పించి, చైతన్యవంతులుగా చేసి, వారి హక్కుల కోసం పోరాడేలా ప్రోత్సహిస్తాయని ప్రభుత్వాలు, అధికారుల పనితీరును విశ్లేషిస్తూ, వారిని జవాబుదారీగా ఉంచుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సామ మాణిక్య రెడ్డి,అత్తెల్లి అనంత్ రెడ్డి,చీర శ్రీనివాస్, అభిషేక్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, జయసింహారెడ్డి, సత్యనారాయణ, వెంకటేష్ పాగ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో విద్యుత్ సమస్యకు పరిష్కారం

**సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి**



**కల్వకుర్తి, జనవరి 13 (నినాదం) :** గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్య ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం కావడం జరిగిందని గ్రామ సర్పంచ్ రాజేశ్వరి రవి గౌడ్ తెలిపారు. మంగళవారం మండలం పరిధిలోని జిల్లెల్ల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ లోఓల్టేజి సమస్య కలదు. లోఓల్టేజి సమస్య తో గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్ లోఓల్టేజ్ సమస్యను జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ,మానిటరింగ్ మెంబర్ జిల్లెల్ల రాములు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి దృష్టికి విద్యుత్ సమస్యను తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గ్రామంలో గతంలో ఉన్న 15 కెవి ట్రాన్స్ ఫార్మర్స్ స్థానంలో నూతనంగా 25 కెవి ట్రాన్స్ ఫార్మర్స్ ను బిగించమని విద్యుత్ అధికారులను ఆదేశించారు. దీంతో గ్రామంలో లోఓల్టేజి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు సంతోషంతో ఎమ్మెల్యే కు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ, మానిటరింగ్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు, సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవిగౌడ్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎముక రవి, గ్రామ కార్యదర్శి తిరుపతి గౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచ్చర్ల శ్రీకాంత్ రెడ్డి, వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేందర్, తాడేం మౌనిక మల్లయ్య, డొక్కు చెన్నమ్మ జంగయ్య, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ వీరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, కుర్వ సంఘం అధ్యక్షులు చిక్కొండ బీరయ్య, నాయకులు మొక్తాల బాల్ జంగయ్య,వీరెడ్డి రాకేశ్ రెడ్డి, దార పాండు, కుమ్మరి శ్రీరాములు, గుమ్మకొండ జంగయ్య,పిప్పల్ల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎల్లమ్మ బోనాలు





**చేవెళ్ల జనవరి 13 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఎల్లమ్మ బోనాలు అంగరంగ వైభవంగా సాగాయి. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఎల్లమ్మ దేవి బోనాలు అంగరంగ సాగాయి. మహిళలు బోనమెత్తి ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులను సమర్పించారు. పోతురాజుల ముత్యాలతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. భక్తులు గ్రామ ప్రజలు యువకులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

# ఘనంగా ఉప్పల వెంకటేష్ జన్మదిన వేడుకలు

**మహిళలకు ముగ్గుల పోటీలు**

**బహుమతులు అందజేత**



**కల్వకుర్తి, జనవరి 13 (నినాదం) :** మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి మాజీ జడ్పిటిసి, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం చరికొండ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు లాల్కోట జంగయ్య గౌడ్,మాజీ సర్పంచ్ లాల్కోట నరసింహ గౌడ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీల నిర్వహించారు. ముగ్గుల పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలకు మొదటి బహుమతి రూ: 3000,పట్టుచీర. రెండో బహుమతి రూ: 2000 పట్టుచీర. మూడో బహుమతి రూ: 1000 పట్టుచీరలను. అలాగే కన్సలేషన్ ప్రైజ్ ల కింద ఐదు మంది ఆడపడుచులకు పట్టుచీరలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు మన సంస్కృతి, సంప్రదాయాలను అలవర్చుకొని భవిష్యత్ తరాలకు సాంప్రదాయాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిద్ధమోని నరేష్ గౌడ్, గ్రామ సీనియర్ నాయకులు సాపా నరేష్,సాబర్, మేడ నర్సింహ,సంగెం శ్రీను, బాదం మహవీర, కాసాని దశరథం, సాప వెంకటయ్య, జంగయ్య,దుర్గయ్య, మహేందర్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తకొండ జాతరలో పటిష్ట బందోబస్తు



**సెంట్రల్ జోన్**

**డిసిపి కవిత**

**భీమదేవరపల్లి జనవరి 13 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలో సంక్రాంతి పర్వదిన సందర్భంగా జరిగే వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు జాతరలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సెంట్రల్ జోన్ డిసిపి కవిత తెలిపారు. కొత్తకొండ జాతరకు వచ్చే భక్తులకు ఏ రకమైన ఇబ్బందులు కలవకుండా పోలీసు వారు తగిన రీతిలో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏసిపి స్థాయి అధికారులు జాతర బందోబస్తు విధులలో ఏసిపి ర్యాంకు అధికారులు ఇద్దరూ, పదిమంది, ఇన్స్పెక్టర్లు, 25 మంది సబ్ ఇన్స్పెక్టర్లు ,350 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# జన నినాదంమై వినిపించాలి

## ప్రజాస్వరం మరింత బలపడాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

### నినాదం తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్





**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 13**

ప్రజల సమస్యలు, ఆశలు, ఆకాంక్షలకు అద్దం పట్టేలా జన "నినాదం"మై వినిపించాలని, ప్రజా సమస్యల పరిష్కార సంకల్పంతో నడుస్తున్న నినాదం తెలుగు దినపత్రిక క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జల్ది శామ్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించి నినాదం పత్రిక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, ముఖ్యంగా ప్రజల నినాదాన్ని అధికార వ్యవస్థల దృష్టికి తీసుకువెళ్లడంలో నిష్పక్షపాత జర్నలిజం అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. నినాదం పత్రిక ప్రజాసమస్యలపై నిరంతరం స్పందిస్తూ, బాధ్యతాయుత పాత్ర పోషించడం అభినందనీయమన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నినాదం పత్రిక ప్రజాసేవా ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది. ప్రజల గొంతుగా, జనసమస్యల ప్రతిధ్వనిగా నినాదం మరింత ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్సీ హరికృష్ణ, ఆయా మండలాల విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రముఖుల ప్రశంసలు..**

నినాదం పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వరరావు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంగం వెంకటపుల్లయ్య, గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు పత్రిక సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా ప్రజల తరఫున ప్రశ్నించే వేదికగా నిలవాలని, నిజాయితీతో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే పత్రికలే సమాజాన్ని ముందుకు నడిపిస్తాయని పేర్కొన్నారు. ప్రత్యేకంగా నినాదం పత్రిక గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజల నినాదాన్ని అధికార యంత్రాంగానికి చేరవేస్తూ బాధ్యతాయుత పాత్ర పోషిస్తోందని ప్రశంసించారు. అలాగే, సమాజ హితం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా జర్నలిజం సాగినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులోనూ నినాదం పత్రిక ఇదే ప్రజాపక్ష ధోరణితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

# ఎంపీ ఈటెల రాజేందర్ చేత నినాదం క్యాలెండర్ ఆవిష్కరణ



**కీసర సర్కిల్, నాగారం డివిజన్, జనవరి 13, (నినాదం)**

కీసర సర్కిల్, నాగారం డివిజన్, ఆర్ ఎల్ నగర్ లో కీసర మండలం రిపోర్టర్ ఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో నినాదం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఎంపీ ఈటల రాజేందర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పత్రికలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నెరవేర్చుకుంటూ, సమాజ స్థాపన, సాంఘిక అభివృద్ధి పేదల పట్ల ప్రేమ, దేశ అభివృద్ధి కోసం పట్టుదలతో కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సమకాలిన పరిస్థితుల్లో వాస్తవాలు తెలుసుకోవాలంటే ప్రజలు పత్రికలు చదవలసిన అవసరం ఉందని తెలిపారు. వార్తా, వార్త శైలి, సంఘటనాల వివరాలు స్థానికుల వ్యాసము పత్రికల కథనంలో తెలుపుతున్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుంట్ల చంద్ర రెడ్డి మాజీ కౌన్సిలర్ విద్యా శ్రీనివాస్ గౌడ్ స్థానిక బిజెపి నాయకులు ఎం సురేష్, బాలరాజు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిఖార్సైన జర్నలిజానికి నిదర్శనం నినాదం

**నాగర్ కర్నూల్ ప్రతినిధి**
**డిసెంబర్ 13 (నినాదం)**

ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిఖార్సైన జర్నలిజానికి నిదర్శనంగా నినాదం దినపత్రిక నిలిచిందని నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ జి పాటిల్ అన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నినాదం దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.నినాదం దినపత్రిక ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ నిజాయితీతో వార్తలు రాస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని ప్రశంసించారు. సమాజంలో అవగాహన పెంచడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందన్నారు ప్రజలకు సరైన సమాచారం అందించడంలో నినాదం దినపత్రిక ముందుందని తెలిపారు.



ఇటీవల కాలంలో ప్రజా సమస్య ఏదైనా అందులో వాస్తవం తెలియాలంటే నినాదం దినపత్రిక చదవాల్సి వస్తుందని అన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న విప్లవాత్మకమైన సంఘటనలు మార్పులపై వినూత్న కథనాలను అందిస్తూ ప్రజల గుండెచప్పుడుగా నినాదం దినపత్రిక మారిందని అన్నారు ప్రధాన పత్రికలకు దీటుగా నినాదం దినపత్రిక నిర్భయంగా రాస్తుందని ఎప్పటికప్పుడు ప్రజల్లో చైతన్యం ప్రశ్నించే తత్వం ఉన్నప్పుడే అధికార యంత్రాంగం స్పందిస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో నినాదం దినపత్రిక మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## ప్రజా సమస్యలను వెలికి తీయడంలో

# నినాదం పత్రిక ముందంజ



**చింతపల్లి, జనవరి 13 (నినాదం)**

ప్రజా సమస్యలను వెలుగు తీయడంలో నినాదం దినపత్రిక ముందంజలో ఉందని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ పట్టణంలో మంగళవారం నినాదం దినపత్రిక క్యాలెండర్ను ఆయన తన కుమారుడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అభిలాష నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నినాదం దినపత్రిక ప్రజా సమస్యలను వెలికి తీయడంతో పాటు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం అభినందనీయమన్నారు. నినాదం దినపత్రిక దిన దిన ప్రవర్ధమానమై పత్రికా రంగంలో ఉన్నత స్థాయిలో నిలుస్తుందని ఆయన ఎంతో ధీమాగా అన్నారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

# నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నినాదం

### నినాదం క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్

**అల్వాల్, అల్వాల్ 13 (నినాదం)**

ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తూ నిజాలను నిష్పక్షంగా రాస్తున్న పత్రిక నినాదం దినపత్రిక అని కార్పోరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో 20 26 నినాదం క్యాలెండర్ ను కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నినాదం జర్నలిస్టులు అందరూ నిజాలను నిక్కసిగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం మరియు అధికారుల దృష్టికి వార్తపరంగా తీసుకువస్తూ సమాజానికి ఉపయోగపడే విధంగా వార్తలు రాస్తున్న నినాదం పత్రికకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరూ సంతోషాలతో ఉండాలన్నారు. ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నానన్నారు.



# వివాదంలో యశ్ టాక్సిస్

### మహిళా కమిషన్ నోటీసులు



కన్నడ స్టార్ నటుడు యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న 'టాక్సిక్' చిత్రం ప్రస్తుతం వివాదంలో చిక్కుకుంది. ఈ సినిమా టీజర్‌ను ఇటీవల చిత్రబృందం విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ సినిమా టీజర్‌లో అశ్లీలతతో పాటు అభ్యంతరకర సన్నివేశాలు ఎక్కువగా ఉన్నాయంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్ర మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. ఆప్ రాష్ట్ర కార్యదర్శి ఉషా మోహన్ ఈ ఫిర్యాదులో పేర్కొంటూ.. టీజర్‌లోని దృశ్యాలు పిల్లల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని, తక్షణమే ఈ టీజర్‌ను సామాజిక మాధ్యమాల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన మహిళా కమిషన్ వెంటనే రంగంలోకి దిగింది. టీజర్‌లోని అభ్యంతరకర దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సెన్సార్ బోర్డుకు లేఖ రాసింది. అంతేకాకుండా, దీనిపై పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని ఆదేశించింది. 'ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోనప్స్' అనే ఉపశీర్షికతో రూపొందుతున్న ఈ చిత్ర గ్లింప్స్‌లో ఇంటిమేట్ సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో నెట్టింట పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. అయితే ఈ విమర్శలపై దర్శకురాలు గీతూ మోహన్‌దాస్ కాస్త ఘాటుగానే స్పందించారు. ఒక మహిళా దర్శకురాలు అయ్యుండి ఇలాంటి సన్నివేశాలను ఎలా చిత్రీకరించారు అంటూ వస్తున్న కామెంట్లను చూసి తాను ఏమాత్రం ఆశ్చర్యపోవడం లేదని, ఆ విమర్శలను తాను చాలా తేలిగ్గా తీసుకుంటున్నానని ఆమె స్పష్టం చేశారు.



# మనశంకరవరప్రసాద్.. తొలిరోజు 84 కోట్లు వసూళ్లు

'పండగకు వస్తున్నాం.. హిట్ కొడుతున్నాం..' అంటూ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చి సందడి చేశారు చిరంజీవి. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదలైంది. ప్రీమియర్స్ నుంచే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు హిట్ టాక్ రావడంతో మొదటిరోజు వసూళ్లపై అందరిలోను ఆసక్తి నెలకొంది. తాజాగా ఆ వివరాలను నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.84 కోట్లు వసూలుచేసినట్లు వెల్లడిరచింది. 'మన శంకరవరప్రసాద్ గారు' బాక్సాఫీస్‌ను బద్దలు కొట్టేశారంటూ పోస్టర్‌ను పంచుకుంది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ అతిథి పాత్రలో సందడి చేశారు. కథేంటంటే..: శంకరవరప్రసాద్ (చిరంజీవి) నేషనల్ సెక్యూరిటీ ఆఫీసర్. కేంద్రమంత్రి శర్మ (శరత్ సక్సేనా) రక్షణ బాధ్యతల్ని చూస్తుంటాడు. మంత్రి కూడా శంకరవరప్రసాద్‌ని తన కుటుంబసభ్యుడిలా చూస్తుంటాడు. భార్య శశిరేఖ (నయనతార) నుంచి వరప్రసాద్.. విడిపోయిన సంగతి తెలుసుకుని, ఓ బోర్డింగ్ స్కూల్‌లో చదువుతున్న తన పిల్లలతో కలిసి గడిపేలా ఏర్పాట్లు చేస్తాడు మంత్రి. పీఈటీగా ఆ స్కూల్‌లోకి అడుగుపెట్టిన శంకరవరప్రసాద్ తన పిల్లలకు చేరువయ్యాడా? అసలు భార్యతో ఎందుకు విడిపోయాడు? వాళ్ల పెళ్లి ఎలా జరిగింది? ఊహ తెలియని వయసులోనే తండ్రికి దూరమైన పిల్లలకు శంకరవరప్రసాదే తమ తండ్రి అనే విషయం ఎప్పుడు తెలిసింది?కర్ణాటకకు చెందిన మైనింగ్ బిజినెస్‌మ్యాన్ వెంకీ గౌడ (వెంకటేశ్)కీ, శశిరేఖకీ సంబంధం ఏమిటి? విడిపోయిన భార్యాభర్తలు తిరిగి కలుసుకున్నారా, లేదా? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవాల్సిందే.



## NINADAM CINEMA



# ఆనాటి ఘటన గుర్తు చేసుకున్న పార్వతి తిరువోతు

తమిళ నటి ఆ పార్వతి తిరువోతు ఓ సినిమా షూటింగ్ లో తనకు జరిగిన చేదు సంఘటన గురించి చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తమిళ్ లో ధనుష్ హీరోగా 2013లో మరియన్ అనే సినిమా వచ్చింది. భరత్ బాలా దర్శకత్వం వహించిన ఈ సినిమా అప్పట్లో సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా షూటింగ్ గురించి మాట్లాడుతూ ' నేను తమిళంలో 'మరియన్' అనే సినిమాలో నటించాను. షూటింగ్ మొదటి రోజు షూటింగ్ లో హీరో ధనుష్ తో లవ్ సీన్ చేస్తున్నాను ఆ సీన్ లో నన్ను పూర్తిగా నీళ్లలో ముంచేశారు. వాళ్ళు నాపై నీళ్లు పోస్తున్నారు. సీన్ సరిగా రాలేదని మళ్ళీ మళ్ళీ నీళ్లు పోస్తూనే ఉన్నారు. అప్పుడు చాలా ఇబ్బంది పడ్డాను. కానీ నా చుట్టూ ఎవరూ నన్ను జాగ్రత్తగా చూసుకోలేదు. ఒకానొక సమయంలో నేను వాళ్ళ దగ్గరికి తిరిగి వెళ్లి హోటల్ కి వెళ్లి బట్టలు మార్చుకుని వస్తాను కాస్త బ్రేక్ ఇవ్వండి అని చెప్పను. వాళ్ళు కాదు అది సాధ్యం కాదు అని అన్నారు. నాకు ఇంకా ఓపిక నశించి గట్టిగా అరుస్తూ ' నేను పీరియడ్స్ లో ఉన్నాను. నేను వెళ్లాలి అని అరిచాను. వాళ్ళు ఏమనుకుంటారోనని కూడా నేను అసలు ఆలోచించలేదు. అప్పుడు సెట్ లో 50 మంది ఉన్నారు. వాళ్ళలో ముగ్గురు మాత్రమే అమ్మాయిలు. అవేవి పట్టించుకోకుండా నేను వెళ్ళిపోయానన్నారు. బట్టలు మార్చుకుందామన్న అదనంగా డ్రెస్ తెచ్చుకోకపోవడంతో ఇబ్బంది పడ్డానని వివరించారు.



# జపాన్‌లో పుష్ప-2 విడుదల

### జపాన్ చేరుకున్న హీరో అల్లు అర్జున్

ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన 'పుష్పరాజ్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 16న జపాన్‌లో 'పుష్ప 2: ది రూల్' భారీ స్థాయిలో విడుదల కానున్న నేపథ్యంలో, ఈ చిత్ర ప్రమోషన్ల కోసం బన్నీ స్వయంగా రంగంలోకి దిగారు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన కుటుంబంతో కలిసి జపాన్ రాజధాని టోక్యోకు చేరుకున్నారు. సోమవారం హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో భార్య స్నేహా రెడ్డి, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి కనిపించిన బన్నీ టోక్యో చేరుకున్నట్లు తెలుస్తుంది. టోక్యోలోని తన హోటల్ గది నుంచి నగర అందాలను చూపిస్తూ అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ప్రస్తుతం వైరల్ అవుతోంది.సినిమా విషయానికి వస్తే.. జపాన్ పంపిణీ సంస్థలు 'గీక్ పిక్చర్స్', 'షోచికూ' సంయుక్తంగా ఈ చిత్రాన్ని అక్కడ విడుదల చేస్తున్నాయి. జపాన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలా ఈ సినిమాను అక్కడ 'పుష్ప కున్రిన్' అనే టైటిల్‌తో విడుదల చేస్తున్నారు. సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో రష్మిక మందన్న 'జాతర' ఎపిసోడ్ మరియు ఫహాద్ ఫాసిల్ పవర్‌ఫుల్ పర్ఫార్మెన్స్ జపాన్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తాయని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787